
## రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..




2 లో..

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 23, నవంబర్ 2025     16 పేజీలు



# స్థానిక సమరానికి సమాయత్తం

2 లో..

**జీవో 46 విడుదల చేసిన ప్రభుత్వం**

- రిజర్వేషన్లు 50 శాతం మించకుండా జీవోలో స్పష్టీకరణ
- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టి, బీసీ, మహిళా రిజర్వేషన్లు అమలు
- గ్రామాల్లో ఆరంభమైన ఎన్నికల హడావుడి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

దేశ అభివృద్ధికి పట్టుగొమ్మలైన గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వము రంగం సిద్ధం చేస్తుంది. దీంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే రెండు మూడు దఫాలు వాయిదా పడుతూ వచ్చిన ఎన్నికలు ఇక నిర్వహించేందుకు ప్రభుత్వము సమయతమైంది. ఎన్నికల నిర్వహణలో భాగంగా జీవో 46 ను ప్రభుత్వం విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేశారు. వార్డు సభ్యులకు 2024 కుల సర్వే ఆధారంగా సర్పంచులకు 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వము జీవో జారీ చేసింది. రొటేషన్ పద్ధతిలో ఎస్సీ ఎస్టీ బీసీ మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు. మార్గదర్శకాలు విడుదల చేసింది.

# ఉపాధి ఉద్యోగులకు ఉద్దెర బతుకులు

- 20 నెలల ఆగిన అడ్మినిస్ట్రేషన్ చార్జీలు
- అరువు ఇవ్వడానికి నిరాకరిస్తున్న వ్యాపారులు
- వేతనం నుంచే స్టేషనరీ బిల్లులు చెల్లిస్తున్న సిబ్బంది
- వేతనాలు ఎప్పుడు వస్తాయో వారికే తెలియదు
- ఇదే పరిస్థితి కొనసాగితే చేతులెత్తే పరిస్థితి



2 లో..

*యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

ఉపాధి హామీ పథకంలోని ఉద్యోగుల స్థితి రోజు రోజుకు అధ్వాన్నంగా మారుతోంది. గత 20 నెలలుగా అడ్మినిస్ట్రేషన్ చార్జీలు విడుదల కాలేకపోవడంతో గ్రామ స్థాయి ఉపాధి సిబ్బంది ఉద్దేర బతుకులుగడపాల్సి వస్తోంది. పనిముట్లు, స్టేషనరీ, ప్రయాణ ఖర్చులు, మానిటరింగ్ ఖర్చులు,ఇవన్నీ ప్రభుత్వమే విడుదల చేయాల్సినవి. కానీ రెండు సంవత్సరాలుగా పైసా కూడా అందకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధి హామీ పనులు సాగిపోతున్నా.. వాటిని నిర్వహించే ఉద్యోగులు మాత్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. గత 20 నెలలుగా అడ్మినిస్ట్రేషన్ చార్జీలు విడుదలకావడం లేదు. దీంతో ఉపాధి సిబ్బంది జీవనం పెను కష్టాల్లో పడింది.

# స్వయం సహాయక మహిళా సంఘాలచే రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తాం

- పైలెట్ పద్ధతిలో ముందుగా నల్గొండ జిల్లాలో వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.
- తక్షణమే స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని ఆదేశించిన మంత్రి

*నల్గొండ.. ప్రతినిధి ..ప్రభాతవార్త నవంబర్ 22*

శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాల ఆవరణలో ఉన్న ఉదయ ఆదిత్య భవన్ లో ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేసి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను

16లో...



# స్థానిక సమరానికి సమాయత్తం

**జీవో 46 విడుదల చేసిన ప్రభుత్వం**

**రిజర్వేషన్లు 50 శాతం మించకుండా జీవోలో స్పష్టీకరణ**

**రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టి, బీసీ, మహిళా రిజర్వేషన్లు**

**అమలు గ్రామాల్లో ఆరంభమైన ఎన్నికల హడావుడి**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

దేశ అభివృద్ధికి పట్టుగొమ్మలైన గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వము రంగం సిద్ధం చేస్తుంది. దీంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే రెండు మూడు దఫాలు వాయిదా పడుతూ వచ్చిన ఎన్నికలు ఇక నిర్వహించేందుకు ప్రభుత్వము సమయతమైంది. ఎన్నికల నిర్వహణలో భాగంగా జీవో 46 ను ప్రభుత్వం విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేశారు. వార్డు సభ్యులకు 2024 కుల సర్వే ఆధారంగా సర్పంచులకు 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వము జీవో జారీ చేసింది. రొటేషన్ పద్ధతిలో ఎస్సీ ఎస్టీ బీసీ మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామపంచాయతీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వము సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేసింది. 100!! ఎస్టి గ్రామాల్లో అన్ని వార్డులు సర్పంచ్ స్థానాలు ఎస్టీలకు మాత్రమే రిజర్వు చేశారు. గత ఎన్నికల్లో రిజర్వ్ చేసిన వార్డులు గ్రామాలు అదే కేటగిరీకి మళ్లీ రిజర్వ్ చేయరాదు. 2019 ఎన్నికల్లో అమలు కాలేని రిజర్వేషన్లు యధాతథంగా కొనసాగిస్తారు. వార్డు రిజర్వేషన్లు ఎంపీడీవో నిర్ణయిస్తారు. నేడు వార్డుల రిజర్వేషన్లు మహిళలకు కేటాయించేందుకుగాను మండల పరిషత్ కార్యాలయాల్లో వివిధ పార్టీల రాజకీయ నాయకుల తో సమావేశం నిర్వహిస్తున్నారు. వారి సమక్షంలో ఎంపీడీవోలు మహిళా వార్డు రిజర్వేషన్లు నిర్ణయిస్తారు. సర్పంచ్ రిజర్వేషన్లు ఆర్డీవోల ఆధ్వర్యంలో నిర్ణయిస్తారు. ఎస్టీ రిజర్వేషన్లు మొదట ఖరారు చేసి తర్వాత ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు నిర్ణయిస్తారు. మహిళల రిజర్వేషన్లు అన్ని కేటగిరీలలో ప్రత్యేకంగా లెక్కించి అమలు చేస్తారు. జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు జీవోలో పేర్కొన్న అంశాలన్నీ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నేటి సాయంత్రానికి వార్డు సభ్యుల, సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఈనెల 26, 27 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వము జీవో జారీచేసిన నేపథ్యంలో తప్పనిసరిగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారని రాజకీయ పక్షాలు అభిప్రాయపడుతున్నాయి. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు ఇంతకుముందే సిద్ధం చేసింది. బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్స్ జిల్లా కలెక్టర్లు జడ్పీ సీఈఓ లకి చేరాయి. ముసాయిదా నివేదికపై కసరత్తు చేస్తున్నారు. ఈనెల 26, 27 తేదీలలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తే డిసెంబర్ 10, 11 తేదీలలో మొదటి విడత, 13, 14 తేదీలలో రెండవ విడత, 16, 17 తేదీలలో మూడో విడత ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు పై కసరత్తు వేగం పుంజుకుంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలను కూడా సిద్ధం చేశారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలను కూడా గుర్తించారు. ప్రత్యేక పోలీసు బలగాలను అక్కడ ఏర్పాటు చేయనున్నారు. ఓటర్ల జాబితాలను విడుదల చేశారు. ఎన్నికల సిబ్బందిని కూడా నియమించారు. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. సుమారు 21 మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి రావలసిన నిధులు నిలిచిపోయాయి. దీంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు తొందరగా నిర్వహించాలని ప్రభుత్వము నిర్ణయించింది. 42!! బి సి రిజర్వేషన్ల సమస్య కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సమయం పట్టే అవకాశం ఉంది. కోర్టు విచారణ పూర్తి అయిన తర్వాత తీర్పు వెలువడినంకనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో గ్రామపంచాయతీలకు ముందుగా ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధిని కొనసాగించేందుకు ప్రభుత్వము ఎన్నికల నిర్వహణకు మొగ్గుచూపింది. ప్రభుత్వము జారీచేసిన 46 జీవో ప్రకారం ఇక ఎన్నికలు జరగడం ఖాయమని స్పష్టమవుతుంది. నేటి సాయంత్రానికి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తేనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మిగిలిన పనులన్నీ జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగానే ఉన్నాయి. రిజర్వేషన్లు ప్రకటించగానే వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించి పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. గ్రామాల్లో ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు రిజర్వేషన్లపై చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42!! రిజర్వేషన్లను పార్టీ పరంగా కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఏఐసీసీ కూడా ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్టీ పరంగా గ్రామ పంచాయతీలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంత మేరకు పార్టీ సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి. కొత్త సమస్యలు ఏర్పడకుండా పార్టీ అధిష్టానము ఈ విషయంలో జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పల్లె సీమల్లో పొలిటికల్ హీట్ పెరిగింది.

## పలువురిని పరామర్శించిన ఊశ

*నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 22*

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన సోమనబోయిన సైదులు కుమారుడు రమేష్ ను నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవలి మృతి చెందిన శిరసన వాడ గోపయ్య,ఆదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిరీషను వాడ వెంకన్న సైదులుల తండ్రి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, మాజీ వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి,బొడిగె యాదయ్య,చిరుమర్తి నరసింహ, ఔరవాణి ఉపసర్పంచ్ జక్కల పరమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు,మోదుగు శేఖర్ రెడ్డి, కొంపల్లి సైదులు,బొడిగె స్వామి, బింగి శ్రీను, సోమనబోయిన స్వామి, సోమనబోయిన అంజయ్య,సోమనబోయిన మధు, సోమనబోయిన నాగరాజు, చాడ రాజురెడ్డి,సోమనబోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగం కు ఘన నివాళులు అర్పించిన నాయకులు

*నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 22*

నార్కెట్పల్లి పట్టణ మాజీ వార్డు సభ్యులు బండారు రామలింగం అనారోగ్యం కారణంగా మృతి చెందగా శనివారం ఆయన దశదీన కర్మ కార్యక్రమం లో మాజీ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి,నార్కట్ పల్లి తాజా మాజీ ఎంపీపీ సుదిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని రామలింగం చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య,చిరుమర్తి యాదయ్య,మాజీ వార్డు సభ్యులు ప్రజ్ఞాపురం రామ కృష్ణ,పుల్లెంల మహేష్,యువజన నాయకులు జెనిగ నాగరాజు, పుల్లెంల వెంకట్,వడ్డేపల్లి నాగరాజు, సామ మధుసూదన్ రెడ్డి,సైదులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త నవంబర్ 22*

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షాది ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి ్ర చెట్లను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం అందజేశారు. ఏపీ లింగోటం గ్రామానికి చెందిన వివిధ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో మాజీ చెరువుగట్టు దేవాలయం డైరెక్టర్ గడ్డం పశుపతి, గద్దగూటి యాదగిరి, మేడ బోయిన ఐలయ్య, చేరుకు నాగరాజు,తండా సైదులు,ఆంజనేయులు, గోరేమియా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి ఉద్యోగులకు ఉద్దేర బతుకులు

**ఉపాధి ఉద్యోగులకు ఉద్దేర బతుకులు**

**20 నెలల ఆగిన అడ్మినిస్ట్రేషన్ చార్జీలు**

**అరువు ఇవ్వడానికి నిరాకరిస్తున్న వ్యాపారులు**

**వేతనం నుంచే స్టేషనరీ బిల్లులు చెల్లిస్తున్న సిబ్బంది**

**వేతనాలు ఎప్పుడు వస్తాయో వారికే తెలియదు**

**ఇదే పరిస్థితి కొనసాగితే చేతులెత్తే పరిస్థితి**

*యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

ఉపాధి హామీ పథకంలోని ఉద్యోగుల స్థితి రోజు రోజుకు అధ్వాన్నంగా మారుతోంది. గత 20 నెలలుగా అడ్మినిస్ట్రేషన్ చార్జీలు విడుదల కాలేకపోవడంతో గ్రామ స్థాయి ఉపాధి సిబ్బంది ఉద్దేర బతుకులుగడపాల్సి వస్తోంది. పనిముట్లు, స్టేషనరీ, ప్రయాణ ఖర్చులు, మానిటరింగ్ ఖర్చులు,ఇవన్నీ ప్రభుత్వమే విడుదల చేయాల్సినవి. కానీ రెండు సంవత్సరాలుగా పైసా కూడా అందకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధి హామీ పనులు సాగిపోతున్నా.. వాటిని నిర్వహించే ఉద్యోగులు మాత్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. గత 20 నెలలుగా అడ్మినిస్ట్రేషన్ చార్జీలు విడుదలకావడం లేదు. దీంతో ఉపాధి సిబ్బంది జీవనం పెను కష్టాల్లో పడింది.స్థానిక దుకాణాలు, వ్యాపారస్తులు అరువు ఇవ్వడానికి నిరాకరిస్తుండగా అవసరాల కోసం కావాల్సిన స్టేషనరీ, ప్రింటింగ్, కంప్యూటర్ సర్వీసింగ్ ఖర్చులను వేతనాల నుంచే భరించే పరిస్థితి ఏర్పడింది. కొన్ని మండలాల్లో అయితే ఉద్యోగులు ప్రతి నెలా వేల రూపాయల మేర ఖర్చులు పెట్టాల్సి వస్తోందని బాధపడుతున్నారు.ఇప్పటికే అనేక మండలాల్లో సిబ్బంది మానసిక ఒత్తిడితో పని చేయలేని స్థితికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే చేతులెత్తే పరిస్థితి వస్తుందని వాళ్లు హెచ్చరిస్తున్నారు.ఉపాధి కార్మికుల వేతనాలు సమయానికి చెల్లించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినా, ఉపాధి సిబ్బందికి అవసరమైన అడ్మినిస్ట్రేషన్ చార్జీల విడుదల మాత్రం ఇంకా పెండింగ్‌లోనే ఉంది.అరువు ఇవ్వడానికి నిరాకరిస్తున్న వ్యాపారులు...ఇప్పటి వరకు గ్రామ దుకాణదారుల దగ్గర ఉద్దెర తెస్తు కనీస పనిముట్లు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేసుకున్న సిబ్బంది,ఇప్పుడు అక్కడ కూడా తిరస్కరణ ఎదుర్కొంటున్నారు. మీ బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుందనీ మీరు చెబుతారు కానీ నెలలైన, సంవత్సరాలైనా డబ్బు తిరిగి రాలేదుఅంటూ చాలా మంది దుకాణదారులు క్రెడిట్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దీంతో సిబ్బంది తన జీతం నుంచే వినియోగ సామగ్రిని కొనాల్సిన దుస్థితి నెలకొన్నది. వాస్తవంగా 3 లక్షలకు పైచిలుకు పని దినాలు కల్పించిన మండలానికి లక్ష రూపాయలు,2 లక్షలకు పైన 3 లక్షల లోపు పని దినాలు కల్పిస్తే 85వేలు, 1లక్షకు పైన రెండు లక్షల లోపు పని దినాలు కల్పిస్తే 75వేలు,1లక్షలోపు పని దినాలు కల్పిస్తే రు.60 వేలచొప్పున అడ్మినిస్ట్రేషన్ చార్జీలను ప్రతి సంవత్సరం విడుదల చేయడానికి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ గత సంవత్సరం జూన్ 15న సర్క్యులర్ నెంబరు 11 56/ ఈజీఎస్/ ఫైనాన్స్ ద్వారా ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలోని 427 గ్రామపంచాయతీల్లోఉపాధి హామీ పథకం ద్వారా వలసలు నివారించడానికి కూలీలకు అందుబాటులోనే చేతినిండా పనులు కల్పిస్తున్నారు.వేతనాలే ఆలస్యమవుతున్న పరిస్థితి...గ్రామ ఉపాధి సిబ్బంది నెల జీతాలు కూడాతరచుఆలస్యమవుతున్నాయి. వేతనం ఎప్పుడు వస్తుందో మా చేతికి మాకే తెలియదు. అదీ ఆలస్యమైతే పాఠశాల ఫీజులు, ఇంటివారి ఖర్చులు, రవాణా ఖర్చులు,ఏదీ మేనేజ్ కావడం లేదుఅంటున్నారు ఒక ఏపీవో పై స్థాయి అధికారులు కూడా నిధుల లభ్యత లేకపోవడంతో ఏ వాగ్దానం చేయలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అడ్మినిస్ట్రేషన్ చార్జీలు రాక పనులు ఆగిపోనున్నాయా?..గ్రామస్థాయి లో ఉపాధి హామీ పథకం పర్యవేక్షణకు అవసరమైన ఖర్చులను కవర్ చేసేఅడ్మినిస్ట్రేషన్ చార్జీలు 20 నెలలుగా పెండింగ్‌లో ఉండటం వల్ల స్టేషనరీ లేక రికార్డుల నిర్వహణలో ఇబ్బందులు క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పథకమే పర్యవేక్షి స్తున్న ఏపీవోలు పడరాని ప్లాట్లుపడుతున్నారు.చేతులెత్తే సే పరిస్థితిలో ఈజీఎస్ సిబ్బంది...నిరంతరం ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, వేతనాలలో అనిశ్చితి.. ఇవన్నీ కలిసి ఉపాధి ఉద్యోగుల మోరల్‌ను దెబ్బతీస్తున్నాయి. ✓ఇలా కొనసాగితే మేము పనిచేయలేము. మా కుటుంబాలను నడపలేని పరిస్థితి. ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఉద్యోగులు స్పష్టంగా చెబుతున్నారు.నిధుల విడుదలలో జాప్యం ఎందుకు?..రాష్ట్రానికి కేంద్రం విడుదల చేయాల్సిన ఉపాధి హామీ నిధులు భారీగా పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రం కూడా తన వాటాను సమయానికి విడుదల చేయకపోవడంతో ఈ చైను పూర్తిగా బ్రేక్ అయింది. ఫలితంగా పథకం అమలు వ్యవస్థలోనే ఆర్థిక సంక్షోభం నెలకొంది.నిలిచిపోయిన 20 నెలల అడ్మినిస్ట్రేషన్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని,వేతనాలను ప్రతి నెలా నిర్ణీత తేదీకి చెల్లించేలా మెకానిజం ఏర్పాటు చేయాలని,రాబడిన బిల్లులను వెంటనే క్లియర్ చేసే విధానం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆటో కాల్వలోకి దూసుకెళ్లి ఒకరి మృతి

**చిట్యాల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు ప్యాసింజర్ ఆటో కాల్వలోకి దూసుకెళ్లడంతో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన అంతటి సీనయ్య ఆటో నడుపు కుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత వారం రోజుల క్రితం తన అత్తగారి ఊరు అయిన చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి వెళ్లి అక్కడే కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. కాగా



శుక్రవారం ఉదయం ఆటో కిరాయికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆటోలో బయలుదేరాడు. రాత్రి అయినా కూడా ఇంటికి రాకపోవడంతో భార్య రజిత పేరేపల్లి గ్రామంలోని ఇరుగుపొరుగు వారికి చెప్పగా అక్కడికి కూడా రాలేదని తెలిపారు. పెద్దకాపర్తి శివారులోని పిలాయిపల్లి కాల్వలో పడిఉన్న ఆటోను గమనించిన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు సీఐ కె. నాగరాజు, ఎస్ఐ రవికుమార్ వెళ్లి చూడగా ఆటోతో పాటుగా పక్కన కాల్వలోనే డ్రైవర్ అంతటి సీనయ్య(39) మృతి చెందిననట్లు గుర్తించారు. మృత దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి నుదుటిపై రక్తపు గాయాలు ఉండటంతో మృతుడి భార్య రజిత తన భర్త సీనయ్య మృతిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.




## చెట్టును ఢీకొట్టి.. యువకుడు మృతి

**చిట్యాల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :**



అతివేగంగా ద్విచక్ర వాహనం నడుపుతూ ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన నకిరేకంటి కౌశిక్ హైదరాబాద్ లో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లి తిరిగి శనివారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడకు బయలుదేరాడు. ఈమేరకు చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి శివారులోని శ్రీపతి ల్యాబ్ సమీపానికి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలైన నకిరేకంటి కౌశిక్(21) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తల్లి నకిరేకంటి సంతోష్ కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## కల్లుగీత కార్మిక సంఘాల రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త,**



సూర్యాపేటలో ఈ నెల 28 నుండి 30 వరకు జరిగే తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ల అచ్చాలు విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం మండల నాయకులతో కలిసి శనివారం ఆయన మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. 28 తేదీన గీతన్నల పేరుతో రణభేరి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత వృత్తి దారుల సంఘం మండల నాయకులు మామిడి హనుమంతు, ఊడుగు సత్తయ్య, బూరుగు శ్రీను, గునగంటి సైదులు, వీరమళ్ళ చంద్రమౌళి, వంగాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెం కృష్ణయ్యకు ఘన నివాళులు

**కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త,**



మండలంలోని దుగినవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెం ఆగమయ్య బాబాయ్ మన్నెం కృష్ణయ్య అనా రోగ్యంతో చనిపోయిన కారణం గా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆదేశాలమేరకు శనివారం జరిగిన కృష్ణయ్య దశ దిన కార్యక్రమాలకు హాజరై, కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రసన్నరాజ్ అందజేసిన ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పూటుకూరి ఏడుకొండలు, సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, చిట్యాల రాజిరెడ్డి, పోల్లేబోయిన వెంకటేశ్వర్లు, మన్నెం ఆగమయ్య, కట్ట శంకర్, కత్తుల శంకర్, మండల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డలకే ప్రాధాన్యం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 22** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డలకే ప్రాధాన్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.శనివారం నార్కెట్పల్లి మండలం లోని శబరి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల్లో చైతన్యం ఆర్థిక అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి సర్కార్ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం 45 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 19 మంది లబ్దిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే వేరుముల వీరేశంకు స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్య క్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు, మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, అధికారులు, మండల తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది మాజీ ప్రజా ప్రతి నిధులు, లబ్దిదారులు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు**

**కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త,**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలోని గ్రామ పంచాయతి వార్డు రిజర్వేషన్లు ఖరారు చేయుటపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈనెల 23వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు కట్టంగూర్ ఎంపీడీవో పెరుమాళ్ళ పెరమాల జ్ఞాన ప్రకాష్ రావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, హైదరాబాదు ఆదేశాల మేరకు మండలములోని గ్రామ పంచాయతీల (22) వార్డు రిజర్వేషన్లు (206) ఖరారు చేయుటపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ఎందుకు సంబంధించి ఆయా రాజకీయ పార్టీల నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## చందు స్మారకార్థం స్థూపం ఆవిష్కరణ

**చిట్యాల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రుద్రారపు చందు ఇటీవల మృతిచెందాడు. చందు స్మారకార్థం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని శనివారం ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా చందు చిత్రపటానికి, స్థూపానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ చందు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల మంజూరు

**హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్ 22 ,ప్రభాతవార్త.**

హుజూర్ నగర్ కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 142 ద్వారా శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల మంజూరే కాకుండా న్యాయమూర్తులను, తగిన సిబ్బందిని కూడా ప్రభుత్వం నియమించినట్లు ఆయన తెలిపారు. కాగా సుమారుగా గత శతాబ్ద కాలంగా హుజూర్ నగర్ లో ఒక్క న్యాయస్థానమే ఉండేది. దానిని అప్పట్లో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుగా పిలిచేవారు. కాలానుగుణంగా ఆ న్యాయస్థానం పేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గా మార్చబడింది. సాముల రామిరెడ్డి బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తర్వాత ఆయన విశేష కృషి చేసి హుజూర్ నగర్ కు సీనియర్ సివిల్ జడ్జి, రెండవ అదనపు జిల్లా జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలను మంజూరి చేయించ గలిగారు. అలాగే తన పట్టు విడవకుండా హుజూర్ నగర్ కు మరొక రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను కూడా మంజూరి చేయించడంలో ఆయన సఫలీకృతుడు అయ్యాడు. దీనితో హుజూర్ నగర్ లో న్యాయ స్థానాల సంఖ్య ఆరుకు పెరిగింది. ఇక్కడ ఆరుగురు న్యాయమూర్తులు వారి వారి న్యాయస్థానాలలో కేసులను విచారించనున్నారు. తన విన్నపాన్ని మన్నించి రెండు అదనపు జూనియర్ సివిల్ కోర్టుల మంజూరు కి సహకరించిన స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కోర్టుల మంజూరి పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలి

మునగాల ,నవంబర్ 22, ప్రభాతవార్త :



అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం( ఐద్వా ) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్షి ్మ మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం నేలమర్రి లో 5వ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐద్వా సంఘం ఏర్పడిన నాటి నుండి మహిళ సమాన హక్కుల కోసం విద్య కోసం బాల్యవివాహాల నిషేధం, ఆస్తి హక్కు చ్టట్ట, వరకట్న వేధింపుల, గృహహింస నిరోధక చట్టంపని చేస్తుందన్నారు. ఈ తరుణంలో జరుగు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో అఖిలభారత ప్రజ్నాతత్రం మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 తేదీ నుండి 28 వరకు జరుగుతున్నవి ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి అనేకమంది మహిళా ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ ప్రచారం లో ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బచ్చలకూర మంగమ్మ, మహిళా సంఘం నాయకులు బి మాధవి, బి నాగమణి, బి ఉమా,ఆర్ సత్యమని, బి భద్రమ్మ,బి ఎల్లమ్మ, ఆర్ రేణుక,ఎన్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

కోదాడ టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా ఆధ్యాత్మిక ప్రదేశాలతో పాటు చారిత్రాత్మక కట్టడాలను సందర్శించినట్లు కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పిల్లలమర్రి, ఫణిగిరి, అర్వపల్లి సూర్య దేవాలయం లాంటి ఆధ్యాత్మిక ప్రదేశాలతో పాటు ఉండ్రుగొండ లాంటి చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులకు క్షేత్రస్థాయిలో చూపిస్తూ వాటి విశిష్టతలు విద్యార్థులకు వివరించినట్ల తెలిపారు. పాఠశాలలో పాఠ్యాంశాలతో పాటు తరగతి గది వెలుపల నూతన ప్రదేశాల విభిన్న సంస్కృతులు చారిత్రాత్మక కట్టడాల వివరాలను విద్యార్థులుకు విషయ పరిజ్ఞానంతో పాటు వికాసం పెరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు మార్కండేయ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆయా ప్రదేశాల యొక్క గొప్పతనాలను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు.

## కార్మికుల శ్రమను దోచుకుంటున్న కేంద్రం

నాంపల్లి, 22 నవంబర్ , ప్రభాతవార్త:

కార్మికుల శ్రమణి దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మికులందరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత పిలుపునిచ్చారు.శనివారం నాంపల్లి లో లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల జెండా బ్యార్జీలతో నిరసన తెలియజేశారు. నాలుగు లేబర్ కోడ్స్ కు అమలు కు జారీ చేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30న నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, సిఐటియు మండల నాయకులు గాదేపాక మరియమ్మ, సులోచన, ఈరమ్మ, పద్మ, ఎల్లయ్య, నాగార్జున, వెంకటయ్య, ఎల్లేష్, శ్రావణ్, రామస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త :



మండలం పరిధిలోని తెల్లబల్లి కాంప్లెక్స్ పరిధిలో కాంప్లెక్స్ సమావేశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెల్లబల్లి లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు జి పద్మావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు టైం టేబుల్ ప్రకారం బోధన చేయాలని సమావేశంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలని తెలిపారు .సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఎఫ్ ఎల్ ఎన్ ప్రకారం భోజనం చేస్తూ ఆటపాటలతో జిల్లా అధికారులు సూచించిన సూచనలతో విద్యార్థులకు చక్కటి బోధనలు చేయాలని వెనకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా సిహెచ్ వెంకటేశ్వర్లు సురేష్ కోటయ్య లు వ్యవహరించారు. ఉపాధ్యాయులు నరేష్ నర్సిరెడ్డి భాస్కర్ పుల్లయ్య ఓంకార్ శ్రీనివాస్ రెడ్డి సూరమ్మ అమూల్య నాగమణి కవిత ప్రవీణ ఉపేందర్ నాగార్జున గోపి సిఆర్పి నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు అధికాదాయం..



. కోదాడ, నవంబర్ 22, ప్రభాతవార్త:

ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ఆర్థిక ఆదాయాన్ని ఇస్తుందని యర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, పతాంజలి డివిజనల్ అధికారి వెంకట్ అన్నారు. శనివారం మండల పరిధిలోని యర్రవరం పిఎస్ఈఎస్ కార్యాలయంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పంట సాగులో పాటించవలసిన నీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం మూడు సంవత్సరాలు దాటిన కాపుకి వచ్చిన ఆయిలపామ్ తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్రొత్తగా వేయదలచిన రైతులకు ప్రభుత్వం అందించే రాయితీల గురించి వివరించారు.ఆయిలపామ్ పంటకు ప్రభుత్వం డ్రిప్, మొక్కలకు నాలుగు సంవత్సరాల వరకు అందిస్తున్న సహకారాన్ని,ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభలను దృష్టిలో ఉంచుకొని ఆసక్తి ఉన్న రైతులు ఆయిలపామ్ పంట వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నలజాల రామయ్య, నలజాల గోవర్ధన్, రావుల వెంకటేశ్వర్లు, మండాది శ్రీను, అన్వేష్ కుమార్, సీఈవో మోలాలి, ఎస్ మీరా, తదితరులు పాల్గొన్నారు.


## పరిమితి లేకుండా కొనుగోలు చేయాలి

నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త

:పత్తి కొనుగోలులో పరిమితులు విధించవద్దని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు అనుకూలించక రైతులు నష్టపోయారు. అధిక వర్షాలతో పత్తి మునిగిపోయింది. ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన విధించడం 8 నుంచి 12 శాతం తేమ ఉండాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. 12 నుంచి 20 శాతం తేమ ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. ఏడు క్వింటాళ్ల పత్తి ఎకరానికి కొనుగోలు చేస్తే మిగిలిన పత్తి ఏమి చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిమితులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## కౌలు రైతు ట్రాక్టర్ దగ్ధం

మునగాల, నవంబర్ 22 , ప్రభాతవార్త



:తమపై కక్ష సాధింపుతోనే ట్రాక్టర్ను తగలబెట్టారని కౌలు రైతు కంటతడి పెట్టిన సంఘటన శనివారం చోటు చేసుకుంది . వివరాల్లో కెళ్తే తాడువాయి గ్రామానికి చెందిన కౌలు రైతు దేశగాని యాదగిరి అదే గ్రామానికి చెందిన రైతు గోపిని రామిరెడ్డి చెందిన వ్యవసాయ భూమిని యాదగిరి కౌలు తీసుకొని గత కొంతకాలంగా సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా వేసంగి పంట సాగు చేసేందుకు ట్రాక్టర్ తో నారు మడి దున్నిన అనంతరం ట్రాక్టర్ ని పొలంలోనే ఉంచి యాదగిరి ఇంటికి వెళ్లిన తరుణం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ట్రాక్టర్ ను వ్యక్తిగత కక్ష తో తగలబెట్టారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.




## సమస్యలపై రాజీలేని పోరు

నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో తాడ్వాయి సింగిల్ విండో మాజీ చైర్మన్, డివైఎఫ్ఐ కోదాడ డివిజన్ మాజీ అధ్యక్షులు మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్వర్గీయ బొంత శ్రీనివాస్ రెడ్డి 18 వర్ధంతిని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిబద్ధతగల కమ్యూనిస్టు నాయకునిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేసేవాడని తెలిపారు.యువతీ,యువకులు బొంత శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య నాయకులు కాసాని రాంబాబు,గోలి సతీష్,బ్రహ్మయ్య,బాబు,నాగేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పక్షాల నాయకులతో సమావేశం

నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులతో నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. గ్రామాల్లో వార్డులకు మహిళా రిజర్వేషన్లు నిర్ణయించే విషయమై ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా రాజకీయపక్షాల నాయకులకు సమాచారం కూడా అందజేసినట్లు తెలిపారు. తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి




చిలుకూరు, నవంబర్ 22, ప్రభాతవా

మ్తండల కేంద్రంలోని కొత్త చిలుకూరు అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం స్థానిక బస్టాండు సెంటర్లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం వైభవంగా జరిగింది. 41 రోజులు మండల కాల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శబరిమలై సన్నిధికి ఇరుముడి కట్టుకొని బయలుదేరారు. యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు మహిళలు భక్తులు హారతులు ఇచ్చారు. అప్పారావు గురుస్వామి, వీరబాబు గురుస్వామిపవన్ కుమార్ ఆచార్య గురుస్వామి, కొండల్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఇరుముడి కట్టారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ ధరించిన అయ్యప్ప స్వాములు మహిళాభక్తులు పాల్గొన్నారు.

## కోటయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

చిలుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నాయకులు ముక్క కోటయ్య మృతి కమ్యూనిస్టు పార్టీ కి



తీరని లోటుని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం కోటయ్య భౌతిక గాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. చిలుకూరు గ్రామంలో సిపిఐ పార్టీకి కోటయ్య అందించిన సేవలను గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సిపిఐ సెక్రెటరీ షేక్ సాయి బెల్లి,, వేరు ఆంజనేయులు, బాలే బోయిన రాంబాబు,కట్టే కోళ్ల నాగేశ్వరరావు, వడ్డేపల్లి కోటేష్, దొడ్డ రమేష్, దొడ్డ నాగేశ్వరరావు, అచ్చయ్య తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 22:*

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో మహిళా సాధికారిత కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాగర్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మీ ృ నరసింహా గార్డెన్






లో జరిగిన నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి, తాను ఎమ్మెల్యేగా, తన అన్న రఘువీర్ ఎంపీగా గెలవడానికి మహిళలు ఇచ్చిన సపోర్టే కారణమన్నారు. గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మహిళల ఆర్థిక, ఆరోగ్యం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు గాను అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం పై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకాన్ని పెట్టి వారి పట్ల ఉన్న గౌరవాన్ని చాటారని అన్నారు. రూ. 500 కే మహిళలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. మహిళలకు రూ. 4 కోట్ల 20 లక్షల వడ్డీ లేని రుణాలను అందించినట్లు, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 65 వేల మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గడచిన రెండేళ్ల కాలంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. నియోజకవర్గంలో మహిళా శక్తి పెట్రోల్ బంకు మంజూరు అయిందని త్వరలోనే ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై స్పష్టత ఇస్తామన్నారు. ఉచిత బస్సు పథకం కింద ఆర్టీసీ సంస్థకు రూ. 1.80 కోట్లు చెల్లిస్తున్నామని, నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రూ. కోటి 20 లక్షలు , యూనిఫామ్ స్టిచ్చింగ్ కు రూ.17 లక్షలు, మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు రూ. 75 కోట్ల చెల్లిచామన్నారు. గత కేసీఆర్ పాలనలో ఇచ్చిన చీరలు కేవలం పాత స్టీల్ సామాన్లకు, నారుమడులకు కట్టేందుకు ఉపయోగపడ్డాయే తప్ప మహిళలు గౌరవంగా కట్టుకోవడానికి ఏమాత్రం పనికిరాకుండా



పోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని విధాలుగా గౌరవించి, వారి అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఇరిగి పెద్దులు, డీఇఓ బిక్షపతి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, తాసీల్దార్ రఘు, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఎంపీడీవోలు సుజాత, విజయలక్ష్మి ృ, ఏపీఎం లక్ష్మీ ృనారాయణ, ఆర్ ఐ నవీన్, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్ మజాహార్ మోహినిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పొట్ట కొట్టే 4 లేబర్ కోడ్స్

*హాలియా,ప్రభాతవార్త, నవంబర్ 22:*

యావత్ కార్మిక వర్గాన్ని పొట్ట కొట్టే విధంగా 29 కార్మిక చట్టాన్ని రద్దుచేసి బడా పెట్టుబడిదారుల కు కేంద్ర బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు అన్నారు. శనివారం హాలియాలో నిర్వహించిన సిఐటియు ఆరవ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఈ చట్టాలను రద్దుఅవటం వలన చిన్న పరిశ్రమల్లో తనిఖీలు ఉండవు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తారు ఫిక్స్డ్ వేతనం పేరుతో పని గంటలు పెంచుతూ కార్మికులకు ఎట్టి చేయించే విధంగా చట్టాలను తెచ్చారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దించే వరకు కార్మిక వర్గ ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 26న సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలన్నారు. అనంతరం అనుముల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా రేబెల్లి




వెంకటేశ్వర్లుతో పాటు మరో పదహారు మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి పత్తి శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీర్, నాయకులు పొదిలి వెంకన్న, అన్నపాక శ్రీను, ఎస్.కె చాంద్ పాషా, బూరుగు వెంకన్న, తోటిపల్లి వెంకటయ్య, నరసింహా, సైదమ్మ ,శంకర్ పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 25:*

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు అకారపు నరేష్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ హాలియా డివిజన్ గర్ల్స్ కన్వెన్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని అగ్రహం వ్యక్తం చేసారు. షి టీమ్స్ ఎక్కడ కూడా సరిగ్గా పని చేయడం లేదని మహిళల పై హత్యచారాలు రోజు రోజు కి పెరిగి పోతున్నాయి అని వాటిని అరికట్టడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా హత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయి భేటీ బచావో బేటి పడావో అని నినాదాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు పనికి వస్తున్నాయి కానీ నిజంగా జరిగే దుర్మార్గాలను అరికట్టడంలో ఏమాత్రం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేకుండా వ్యవహరిస్తున్నాయా అన్నారు. కళాశాలలో మహిళలపై ర్యాగింగ్ ఘటనలు ప్రతిరోజు చూస్తున్నాము ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో హత్యాచారం జరుగుతున్న కానీ వాటిని అరికట్టడంలోఎందుకు నిరక్ష ్యంగా ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాశయ్యు కరుణ చేయడం సరికాదన్నారు. అనంతరం జిల్లా కన్వెన్షన్ కమిటీ



19మంది సభ్యులతో ఎన్నుకున్నారు. జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా ఎం.పరిమళ, జిల్లా కో కన్వీనర్ గా భవాని, సహస్ర, వర్షిత, నవ్య, మాధవి, శ్రావణి, శ్రీలత, సంధ్య, అనిత, శ్రీ సాయి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, చందన, సిరి, అస్మిత, సింధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి:

*త్రిపురారం, నవంబర్ 22. ప్రభాతవార్త:*

ఆరోగ్యకరమైన జీవన విధానంతో మానవాళి మనగ డకు దోహదపడే కాలుష్య రైతు సమాజం కొరకు విద్యార్థి దశలోనే చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. సరికొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు వేదికైనా స్థానిక ఆల్ఫా ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.ఏ. సలీం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రీన్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే చెట్లను నాటి వాటి పరిరక్షణకు దత్తత తీసుకొని సంరక్షి ంచి పలువు రుకి ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్పృహతో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాల న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకు పచ్చని దుస్తులతో ఆకర్షణీ యం గా ముస్తాబై పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.




## బుద్ధ వనమును సందర్శించిన రాష్ట్ర లీగల్ సర్వీస్ సెక్రటరీ మెంబర్



*నాగార్జునసాగర్, ప్రభాతవా నవంబర్, 22:*

నాగార్జునసాగర్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ సెక్రటరీ మెంబర్ పంచాక్షరీ కుటుంబసమేతంగా సందర్శించారు. సాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి పెద్దఊర ఇన్చార్జి తాసిల్దార్ శ్రీదేవి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధ వనాన్ని సందర్శించి బుద్ధుని పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించారు. బుద్ధ వనంలోని బుద్ధ చరితవనం, జాతకవనం,ధ్యానవనం,స్తూప వనాలను సందర్శించిన అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలోని బుద్ధ వనం విశేషాలను తెలిపే వీడియోను వీక్షి ంచారు. మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన వీరిచే బుద్ధ జ్యోతిని వెలిగించి బుద్దవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర టూరిజం లాంచీలో నాగార్జున కొండను అక్కడ పురావస్తు మ్యూజియంని, పునర్ నిర్మిత కట్టడాలైన సింహాళ విహారం,మహాస్తూపం,అశ్వామేధ యజ్ఞశాల మొదలగు వాటిని సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్దవనం విశేషాలను, నాగార్జునకొండ చారిత్రక వివరాలను, నాగార్జునసాగర్ డ్యాం ప్రత్యేకతలను వివరించారు.వీరితో పాటు సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, ప్రోటోకాల్ ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,కోర్టు సిబ్బంది ఖాలిక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్

*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్22*



మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పీఎం శ్రీ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిడమనూరు మోడల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేషధారణ ధరించి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా వివిధ రకాల వంటకాలను స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వంటకాలను రుచి చూసి వారిని పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సలీం, నాగుల్ మీరా శేఖర్, సంధ్య, రాజశేఖర్, సైదులు, ఏడుకొండలు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతి

*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్22*

మండలస్థాయి లో శనివారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతిని పొంది 28వ తారీఖున జిల్లాస్థాయికి ఎంపిక కావడం జరిగింది ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల ఎంపికైన విద్యార్థులను వెంకట్, లేనిన్, కీర్తి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సైదులు నాగుల్ మీరా, శేఖర్ సలీం, ఏడుకొండలు, సంధ్య రాజశేఖర్ ఎంపికైన విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్ బో పాఠశాలలో ముగిసిన బాలల దినోత్సవ వేడుకలు..





*.కొండమల్లేపల్లి 22 నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిత్ లాల్ లాల్‌నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శనివారం పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14 నుండి 21 తేదీ వరకు బాలల దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించినట్టు, ఈ వారోత్సవాలలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, ప్రతిభను గుర్తించేందుకుగాను చిత్ర లేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం, ఫ్యాన్సీ దుస్తుల పోటీ, సంభాషణ పోటీ, అక్షర క్రీడ, పాటలు,ఆటలను రోజుకో వేడుకను నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ ఏం. ఆనంద్ రెడ్డి తెలిపారు చివరగా శనివారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో వారోత్సవ వేడుకలు ముగిసాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం ఆనంద్ రెడ్డి ప్రిన్సిపల్ పర్వీన్ సుల్తానా, బాలయ్య, సుష్మ, శ్రీలత, శైలజ, నాగమణి, కళ్యాణి, విజయలక్ష్మి మ్మ, సంధ్య, నిఖిత,కీర్తి,ధనలక్ష్మి మ్మ, ధనమ్మ,అంకిత, ఎఫ్సిబా, శోభారాణి,సరస్వతి, స్వాతి, శోభారాణి, సువర్ణ, అనంతలక్ష్మి మ్మ, మాధవి, కావ్య, సుజాత, శోభారాణి, సరస్వతి, స్వాతి, శోభారాణి, సువర్ణ, ఉమా లలిత, యశ్వంత్, డాన్స్ మాస్టర్ చిన్న పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి హరీష్ రావు



*గట్టుప్పల్ /మర్రిగూడ, ప్రభాతవార్త నవంబర్*

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు శనివారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనకు అత్యంత సన్నిహితులైన దేశ్‌ముఖ్ కుటుంబంలో ఇటీవల జరిగిన వివాహానికి, తమ తండ్రి చనిపోవడంతో హాజరుకాలేకపోయిన హరీష్ రావు, ఈరోజు మర్రిగూడలోని దేశ్‌ముఖ్ నివాసానికి ప్రత్యేకంగా వచ్చారు.కొత్త దంపతులను హరీష్ రావు ఆశీర్వచనాలు అందించారు. తన సన్నిహితుడు దేశ్‌ముఖ్‌తో కాసేపు మాటలాడి, వ్యక్తిగత, రాజకీయ అంశాలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయంగా మరియు వ్యక్తిగతంగా కూడా దేశ్‌ముఖ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి అత్యంత విశ్వసనీయ సన్నిహితుడు.మాజీ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఉజ్జిని యాదగిరి రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి శ్రవంతి, కర్నె ప్రభాకర్, బాలల హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ అంజన్ రావు, జిల్లా-మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోతులు ,వీధి కుక్కల బెడద తొలగించాలని వినతి.

*...కొండమల్లెపల్లి,22 నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పట్టణంలో కోతుల, వీధి కుక్కల బెడదను అరికట్టి వాటిని దూర ప్రాంతాలకు తరలించాలని కోరుతూ శనివారం సాగర్ రోడ్ తిరుమల నగర్ కు చెందిన పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శి డాకు నాయకు వినతిపత్రం అందచేశారు. మండల కేంద్రంలో కోతుల, వీధి కుక్కల తో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు.కోతులు ఇంట్లో ఉన్న ఆహార పదార్థాలను తీసుకవేళ్ళడమే కాకుండా ఇంటి పైన ఆరవేసుకున్న బట్టలను చిందరవందరగా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా కాలనీల్లో తిరుగుతూ ద్విచక్రవాహనాలకు అకస్మాత్తుగా అడ్డంగా వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ కాలనీ వాసులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,సురకారపు చిన మారయ్య, నీల లక్ష్మ్మయ్య,జెట్టమోని యాదయ్య,బుచ్చి రెడ్డి,ముచ్చర్ల కరుణాకర్ ,వెంకటేశ్వర్లు కామిశెట్టి శ్రీను,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన సన్ షైన్ పాఠశాల విద్యార్థులు



*చండూరు,22 నవంబర్, ప్రభాతవార్త:*

నకిరేకల్ లోజరిగిన ఇంటర్ స్టేట్ షోటోకాన్ స్టేట్ లెవెల్ చాంపియన్షిప్ పోటీలలో చండూరు మున్సిపాలిటీలో గల సన్ షైన్ పాఠశాల విద్యార్థులు పాల్గొని గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు.ఫిదియాన్ ఎనిమిదవ విభాగంలో గోల్డ్ మెడల్, సాద్ ఏడవ విభాగంలో గోల్డ్ మెడల్, విగ్నేష్ 6వ విభాగంలో గోల్డ్ మెడల్ , ఐదవ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరాటేలో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మెమొంటోలతో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే ద్వారా శారీరిక దారుఢ్యం దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించుకోవచ్చునని అన్నారు. క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగవచ్చునని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడంలో కరాటే శిక్షణ కీలకమని అన్నారు. సమాజంలో చదువుతోపాటు బహుముఖ ప్రజ్ఞాశీలులై ఉండడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , వినయ్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల మహాసభలను విజయవంతం చేయండి



*చండూరు,22 నవంబర్ ప్రభాతవార్త:*

గీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల , గీత రణభేరి పోస్టర్లను, కరపత్రాలను మున్సిపల్ కేంద్రంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాందారి యాదయ్య, మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. సూర్యాపేట లో ఈ నెల 28,29, 30 న. జరిగే కల్లుగీత కార్మికుల రణభేరి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం నకిరే కంటి భిక్షం , బొమ్మ గాని రాములు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల కొనుగోళ్లపై మర్రిగూడ రైతుల ఆవేద



*గట్టుప్పల్/మర్రిగూడ ప్రభాతవార్త*

మర్రిగూడలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్న వడ్లను స్వీకరించకుండా సెంటర్ ఇన్‌చార్జి వ్యవహరిస్తున్నారని స్థానిక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటే సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుదబాక్షపల్లి కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని ఇన్‌చార్జి చెబుతున్నారని వారు ఆరోపించారు.దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి తమకు నష్టం జరుగుతోందని రైతులు తెలిపారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు రైతులపై మరింత భారంగా మారుతున్నాయని బాధపడుతున్నారు.రైతులు సంబంధిత అధికారులను వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలనీ, మర్రిగూడ కేంద్రంలోనే సన్న వడ్ల కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలనీ కోరుతున్నారు.

## మునుగోడు వార్త

### నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని రాస్తారోకో



*గట్టుప్పల్ /మర్రిగూడ, ప్రభాతవార్త 22 నవంబర్*

మర్రిగూడ మండల పాత బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 20న నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ!!29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా నూతన లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులు ప్రమాదంలో పడతాయని, సమ్మెకు 60 రోజుల ముందే నోటీసు ఇవ్వాలని విధించడం కార్మిక వ్యతిరేక నిర్ణయమని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకొని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్యార యాదగిరి, ఒంపు ముత్తమ్మ, మర్రి ఇందిరమ్మ, ఐతపాక పద్మ, గారదుర్గమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిన్నీ రైస్ మిల్లుల్లో వడ్ల కొనుగోలు వివరాలు తప్పనిసరి

*గట్టుప్పల్:ప్రభాతవార్త*



మండలంలోని బిన్నీ రైస్ మిల్లులు వడ్ల కొనుగోలు, సేకరణ, వర్కింగ్, ట్రేడింగ్ వంటి అన్ని వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉంచాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ సూచించారు. శనివారం గట్టుప్పల్ పరిధిలోని పలు రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ!!వడ్ల కొనుగోలు, రైతుల వివరాలు, స్టాక్ వివరాలు మిల్లులో రికార్డుల రూపంలో ఉండకపోతే, ఆ మిల్లులపై అనుమానాలు కలగడం సహజమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో కొన్ని రైస్ మిల్లులు రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వకు కేరాఫ్ అడ్రెస్‌లుగా మారడం ఆందోళనకరమని అన్నారు. ఇటీవల నమోదైన పలు కేసులు ఈ విషయం స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.రేషన్ బియ్యం దందాలో పాల్గొనే మిల్లులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని, అలాంటి మిల్లులను సీజ్ చేయడం ఖాయమని రఘునందన్ హెచ్చరించారు. రైతుల వివరాలు, వారి నుంచి కొనుగోలు చేసిన వడ్ల రసీదులు, సేకరణ రికార్డులు, స్టాక్ రిజిస్టర్ వంటి పత్రాలు స్పష్టంగా ఉండాలని, అవి లేకపోతే అక్రమాలకు అవకాశం దొరుకుతుందని తెలిపారు.పౌర సరఫరాల శాఖ తరఫున అక్రమ రవాణా, అక్రమ నిల్వలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని మాచన రఘునందన్ చెప్పారు.

## స్మశాన వాటిక నిర్మాణం నిలిపివేయాలంటూ రైతుల వినతి

*గట్టుపల్ /మర్రిగూడప్రభాతవార్త*



మర్రిగూడ మండలం రాజపేట తండా గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 316లో స్మశాన వాటిక నిర్మాణం చేయవద్దని చుట్టుపక్కల రైతులు శనివారం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ స్థలంలో పురాతన కాలం నుంచి మండలమ్మ దేవాలయం ఉన్నందున అక్కడ శ్మశాన వాటిక ఏర్పాటుచేయడం సముచితం కాదని వారు పేర్కొన్నారు. దేవాలయానికి అనుచిత దూరంలో శ్మశాన వాటిక ఏర్పాటవుతుందని, గ్రామ పెద్దలు, గ్రామస్తుల భావాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పగడాల లింగయ్య, అంజయ్య, సత్తయ్య, శ్రీరాములు తదితర రైతులు పాల్గొన్నారు.




# సామాజిక సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అవార్డు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 22**

గత 16 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవలు చేసినందుకు గాను నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందగల స్థాయిలో జెనీవా సభ్యత్వం ఉన్నటువంటి గొప్ప విశ్వ విద్యాలయం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు గల భారత వర్చువల్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ అండ్ ఎడ్యుకేషన్, నవయుగ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు సంయుక్తంగా నవంబర్ 8వ తేదీన వీ జె ఇంటర్నేషనల్ హోటల్ నందు నిర్వహించిన యూనివర్సిటీస్ స్థానకోత్సవం లో భాగంగా డాక్టరేట్ అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో భారతదేశం తరఫున మూడు యుద్ధాలలో పాల్గొన్నటు వంటి ప్రముఖ ఎయిర్ఫోర్స్ ఆఫీసర్ , 2006 లోఅమెరికన్ ప్రెసిడెంట్ జార్జ్ బుష్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఎర్రచందం నాగలి బహుమతిగా ఇచ్చినటువంటి ప్రముఖ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ కృష్ణం రామరాజు, యూనివర్సిటీ డీన్ స్వామి, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి చేతులమీదుగా నిర్వహించిన అవార్డు ఫంక్షన్లో దేశంలో వివిధ రంగాలలో సామాజిక సేవలు అందిస్తున్నటువంటి ప్రముఖులతో పాటు తెలంగాణ నుండి సోషల్ సర్వీస్ లో సేవలందిస్తున్న శ్రీకృష్ణ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సోమనబోయిన శ్రీశైలం యాదవ్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు , యూనివర్సిటీ సర్టిఫికెట్ మరియు లైఫ్ టైం ఎచీవ్మెంట్ అవార్డును అందజేశారు. నార్కెట్పల్లి



మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన సోమనబోయిన శ్రీకృష్ణ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సోమనబోయిన శ్రీశైలం యాదవ్ శ్రీకృష్ణ కో ఆపరేటివ్ సొసైటీ స్థాపించి మేనేజింగ్ డైరెక్టర్ గా గత ఆరు సంవత్సరాలుగా ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, బ్యాంకింగ్ రంగంలో కోఆపరేటివ్ రంగంలో శ్రీకృష్ణ కోపరేటివ్ సొసైటీని దేశంలో ఒక ఉన్నత స్థానానికి తీసుకెళ్లినందుకు, నాబార్డ్ సబ్సిడరీ నాబ్ కిసాన్ వారి అనుసంధానంతో దేశంలోని అగ్రిస్టార్ట్ అప్స్ లో 2025 సంవత్సరంలో టాప్ 25వ స్థానంలో నిలిచినందుకు, 2006 నుండి రైతులకు రసాయనక ఎరువుల వినియోగం వలన మానవ ఆరోగ్యంపై తీవ్రమైన అయిన ప్రభావం చూపుతోందని రైతులందరికీ ఆర్గానిక్ ఎరువులపై అవగాహన కల్పిస్తూ ఎంతో మంది రైతులని సేంద్రియ వ్యవసాయం వైపు నడిచేలా తెలంగాణ వ్యాప్తంగా ఎడ్యుకేట్ చేసి ముఖ్యంగా నల్గొండలో బత్తాయి నిమ్మ రైతులను రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించి సేంద్రియముతో పండ్ల తోటలు సాగు చేసే విధంగా చేసినందుకు గాను, రైతులకు ఎర్ర చందనం, శ్రీగంధం మొక్కలు అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలను రైతులకు విరివిగా అందించినందుకు గాను కోఆపరేటివ్ రంగంలో అగ్రస్థానంలో కొనసాగుతూ సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టాను అందించారు. నార్కట్పల్లి బ్రాహ్మణ వెల్లంల గ్రామ వాసి సోమనబోయిన శ్రీశైలం యాదవ్ కీ బెంగళూరు భారత్ వర్చువల్ యూనివర్సిటీ నుండి సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య, గోపాలాయపల్లి మాజీ ఎంపిటిసి గాలి నరసింహ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రావణ్, నార్కట్పల్లి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పన్నాల యాదగిరి రెడ్డి, కొండపాకని గూడెం తాజా మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్, నాయకులు తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త**



పేద ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం స్థానిక బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ది దారులకు అందచేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, వెల్మినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, గుడిపాటి లక్ష్మీనరసింహ, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజ నేయులు గౌడ్ లతో పాటు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష పుష్పార్చ అమావాస్య

## జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 22**

అత్యంత మహిమాన్వితమైన, భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న తెలంగాణ శ్రీశైలం గా విరజిల్లుతున్న చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ప్రతినెల నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తుల హరణామ స్మరణల మధ్య నిర్వహించారు.నిత్య కైంకర్యములు నిర్వహించిన అనంతరం సామూహిక రుద్రాభిషేకములు, సత్యనారాయణ స్వామి వ్రతములను ఆచరించారు.ఈ దేవాలయంలో అమావాస్య రోజు స్వామివారిని దర్శించి, పూజించి,అర్చించి, అభిషేకములు నిర్వహించిన భక్తులకు అనేక మానసిక రుగ్మతల నుండి విముక్తి కలుగుతుందని భక్తుల నమ్మిక. ఈ క్రమంలోనే ప్రతి అమావాస్య రోజు వేలాదిగా రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఖఓం నమశ్శివాయ ఖఅనే పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ స్వామి వారిని దర్శించుకుంటూ ఉంటారు. అమావాస్య రోజు గుట్టపైనే నిద్రించడం అనాదిగా వస్తున్న ఆచారం.కాగా గురువారం అమావాస్య సందర్భంగా



చెరువుగట్టుగుట్టపై వేలాది మంది భక్తులు తీవ్రమైన చలిని సైతం లెక్కచేయకుండా స్వామివారిని దర్శించుకోవడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. ఇటీవల నూతన కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సల్వాది మోహన్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సాయంకాలం స్వామి వారి మహా మండపంలో వేదమంత్రోచ్చరణల మధ్య శైవాగమ శాస్త్ర ప్రకారం లక్ష పుష్పార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చక బృందం దేవాలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలి

**చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పూర్తి చేసి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని, ఇంటి స్థలాలు ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మద్ది లింగయ్య కు ఘన నివాళులు

**చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త**



రైస్ మిల్లు డైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు, సిపిఎం సీనియర్ నాయకులు మద్ది లింగయ్య సేవలు ఎప్పటికీ మరువ లేనివని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో శనివారం మద్ది లింగయ్య మూడవ వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు. కార్మిక వర్గ పక్షపాతిగా లింగయ్య కడవరకు నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా లింగయ్య చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, ఏళ్ల మారయ్య, అక్కెనపల్లి నాగయ్య, జిట్ట స్వామి, మామిడి హన్మంతు, జిట్ట స్వామి, పాలమాకుల అర్జున్, బద్దుల రమేష్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

## కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్

**కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త,**ఒక్క సీసీ కెమెరా వేయికళ్ళకు సమానమని, నేరాల నియంత్రణ కు ఇవి ఎంతగానో దోహదపడతా యని కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ అన్నారు. జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు



చేసుకునేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే చొరవ తీసుకొని మండల పరిధిలోని జాతీయ రహదారిపై పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామన్నారు. గ్రామాలు, కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంస్థలు ముందుకు రావాలన్నారు. సీసీ కెమెరాలు ఉండడం ద్వారా నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి త్వరగా చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

## ఎస్ఐ రవీందర్

**కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త,** అగ్ని ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసు కోవాలని కట్టంగూరు ఎస్ఐ మునుగోటి రవీందర్ అన్నారు. కట్టంగూర్ మండలం అయిటి పాముల లోని శ్రీనాథ్ ఫైబర్ కాటన్ మిల్లును సందర్శించి, అగ్నిమాపక భద్రతా చర్య లను ఎస్ఐ శనివారం పరి శీలించారు. ఈ సంద ర్భంగా యస్.ఐ. రవీందర్



మాట్లాడుతూ మాట్లాడుతూ శ్రీనాథ్ ఫైబర్ కాటన్ మిల్లులో అన్ని వ్యవస్థలు మంచి స్థితిలో ఉన్నాయని తెలిపారు.

# యువత చదువుతోపాటు సంస్కృతి, కలలు సాహిత్యం రంగాల్లో రాణించాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్





**నల్గొండ టౌన్ నవంబర్ 22, ప్రభాతవార్త:** యువత చదువుల్లోనే కాకుండా, సంస్కృతి, కళలు, సాహిత్యం, పెయింటింగ్ రంగాలలో రాణించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2025 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జె సి మాట్లాడుతూ.. నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీభవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతీక కావాలని, యువత చదువులోనే కాకుండా సంస్కృతి, కళలు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ ల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేందర్, నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్ , కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనిషా సింగ్, బాలు తదితరులు పాల్గొన్నారు .

# నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

**నల్గొండ టౌన్ నవంబర్ 22, ప్రభాతవార్త:** ఎన్సీసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో కళాశాల ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం, రక్తదాన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమానికి 31వ ఎన్సీసీ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ మేజర్ మాధవరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, కార్యక్రమ సమన్వయకర్త ఎన్సీసీ ఆఫీసర్ చిలుముల సుధాకర్, ఫ్యాకల్టీ సభ్యులు మరియు ఎన్సీసీ క్యాడెట్లు హాజరయ్యారు. ప్రముఖులు మాట్లాడుతూ.. రక్తదాన ప్రాముఖ్యత, విలువలను వివరించి, ఒక యూనిట్ రక్తం అనేకమంది ప్రాణాలను రక్షించగలదని పేర్కొన్నారు. ఇటువంటి మానవతా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, క్రమశిక్షణ, బాధ్యత, సామాజిక చైతన్యంతో కూడిన పౌరులను తీర్చిదిద్దడంలో ఎన్సీసీ పాత్ర ఎంతో ముఖ్యమని క్యాడెట్లకు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధికారులు శిబిరాన్ని పర్యవేక్షించి, సరైన వైద్య విధానాలు, భద్రతా చర్యలు పాటించేలా చూసారు. అనేక మంది క్యాడెట్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసింది. వివరగా పాల్గొన్న వారందరి సహకారంతో ఈ కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది. ఈ అర్థ వంతమైన కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు కళాశాల ఎన్సీసీ యూనిట్‌ను అభినందిస్తూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరం ఎన్సీసీ నినాదమైన "ఏకతా మరియు అనుశాసన" కు ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలిచింది. భవిష్యత్తులోను దేశ నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనడానికి ఇది క్యాడెట్లకు ప్రేరణ ఇస్తుందన్నారు.




# ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు వివరించాలి

జిల్లా ప్రచారక్ ఋషివర్ధన్ జీ,

**చింతపల్లి (పి. ఏ. పల్లి ) నవంబర్ 22 ప్రభాత వార్త :** స్వయం సేవకులు సమాజంలోని ప్రతి హిందూ కుటుంబాన్ని కలిసి ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించాలని జిల్లా ప్రచారక్ ఋషివర్ధన్ జీ,అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ గత 100 సంవత్సరాల్లో చేసినటువంటి సేవా కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు వాటిని వివరించే ఒక కరపత్రాన్ని, పుస్తకాన్ని ప్రజలందరికీ అందచేసి, సంఘ యాత్ర అనే పుస్తకాన్ని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ ఋషివర్ధన్ జీ,ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నవంబర్ 20 నుంచి ఇంటింటి జన జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయం సేవకులు సమాజంలోని ప్రతి హిందూ కుటుంబాన్ని కలిసి ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించడంతో పాటు శతాబ్ది లక్ష్యంగా సమాజంలో మార్పు కోసం పంచపరివర్తన అనే ఐదు కార్యక్రమాలైన పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, పౌరవిధులు, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ జీవన విధానం గూర్చి ప్రతి హిందువు కుటుంబానికి వివరించడంతో పాటు విటిని ఆచరించే విధంగా ప్రోత్స హించడం జరుగుతుందన్నారు . ఈ పంచ పరివర్తన ద్వారా సమాజంలో ఒక మంచి వాతావరణాన్ని తీసుకొరావడానికి సంఘం తన వంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బౌద్ధిక్ ప్రముక్ కృష్ణారావు జి,జిల్లా ఘోష్ ప్రముక్,బుజభల్ జి,బోలాసని సత్యనారాయణ,చేనమోని రాములు, సముద్రాల నగేష్, శివర్ల రమేష్, కుంభం శ్రీనివాస్ రెడ్డి,మోరా వెంకటరమణ , ఎర్ర వెంకటయ్య, గజ్జ అభినవ్ తదితరులు పాల్గొన్నారు...



# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంచీల పంపిణీ..

**చింతపల్లి (పి. ఏ. పల్లి)నవంబర్ 22 ప్రభాత వార్త :** చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం చేయూత ఫౌండేషన్ మంచాల ఆధ్వర్యంలో తన మిత్రుడు భార్గవ్ జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులకు 20 బెంచీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అజయ్ కుమార్ రెడ్డి, కృష్ణ, అనిల్, తరుణ్, సుజిత్, రమేష్, శివ, నవీన్, ప్రసాద్, రాము, పంచాయతి సెక్రటరీ వినోద్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, ఎస్ఎంసి చైర్మన్ వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు






# తండ్రిని పట్టించుకోని కొడుకుల సేల్ డీడ్ రద్దు

**నవంబర్ 22 ప్రభాతవార్త తిప్పర్తి**



వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదంటూ తిప్పర్తి మండలం రాజుపేట గ్రామానికి చెందిన లోకానికి కోటయ్య జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు బాధితుడు తన పెద్ద కొడుకు 1,17 గుంటకల చిన్న కొడుకు 1, 17 గుంటల భూమిని సేల్ డీడ్ తిరిగి తండ్రి కోటయ్య పేరు మీద బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు తన భూమి ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్. ఆర్ డి ఓ. తిప్పర్తి తాసిల్దార్ ఆర్ రామకృష్ణ . సిఐ కొండల్ రెడ్డి. ఎస్ఐ శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ

**నవంబర్ 22 ప్రభాత వార్త తిప్పర్తి**



తిప్పర్తి మండలం లోని ఆదివారం. సోమవారం ఇందిరమ్మ మహిళ శక్తి చీరలో పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సుధాకర్. ఏపిఎం సంకు హరికుమార్ తెలిపారు తిప్పర్తి మండలానికి 8350 ఇందిరమ్మ చీరలు వచ్చినట్లు తెలిపారు. అన్ని గ్రామాలలో ఆటోల ద్వారా చీరలు పంపిస్తున్నట్లు తెలిపారు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సంఘం మహిళ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. 23వ తేదీ. మామిడాల .గడ్డి కొండారం .గోదావరి గూడెం. శిలార్మియగూడెం. ఏ దుప్పలపల్లి. ఎర్రగడ్ల గూడెం. జొన్నగడ్డలగూడెం. రాజుపేట .గ్రామాల్లో నిర్వహించినట్లు తెలి పారు 24వ తేదీ సోమవారం రోజు మండలంలోని మిగిలిన గ్రామాలలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులు తెల్ల రేషన్ కార్డు కలిగి సంఘంలో లేని 18 సంవత్స రాలు పూర్తయిన మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**గుర్రంపోడు (పెద్ద అడిశర్లపల్లి)22 నవంబర్ ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి!! ఆదేశాల మేరకు గుర్రంపోడు మండలంలోని చామలోని బావి గ్రామానికి చెందిన లబ్ధిదారులు రామసాని అండాలు 60000 రూపాయలు,మంటిపల్లి లింగయ్య కు 12000 రూపాయలు, మంటిపల్లి స్వరూపకు 38000 రూపాయలు,కోర్పోలు శ్రీనివాస్ రెడ్డి 60 వేయిల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల శంకర్ గౌడ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆసరాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసాని సుధీర్ రెడ్డి, తిరందాస్ నరసింహ, వల్కి ప్రభాకర్, పోలేని శంకరయ్య, మంటిపల్లి ఆంజనేయులు, షేక్ చాంద్ పాషా, రామసాని మోహన్ రెడ్డి,ముద్దు యాదయ్య, ఇటికాల వెంకటయ్య, మంటిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,**

*బీబీనగర్, నవంబర్ 22 (ప్రభాతవార్త):*

సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మగ్దంపల్లి, గొల్లగూడెం, రావి పహాడ్, రావి పహాడ్ తండా, మాదారం గ్రామాలలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా గ్రామాలలో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయంతో గ్రామాలలో హెచ్ఎండిఏ నిధులతో ఈ ప్రభుత్వంలో లేని విధంగా అధిక నిధులు పెట్టి గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం తినలేక పోయే వారమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్ ఆయంలో 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేకపోయిందని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో ఇల్లు రానివారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో భునాదిగాని కాలువ అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.



రైతులకు ఇబ్బంది లేకుండా, క్రాప్ హాలిడే లేకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బొల్లెపల్లి కాలువ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 24వ తేదీ నుండి నియోజకవర్గంలో మహిళలకు గతంలో ఇచ్చిన చీరల మాదిరిగా కాకుండా నాణ్యమైన చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నదే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన సాగిందని, దోచుకో దాచుకో అన్న విధంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, జిట్టా మహేందర్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, దూదల మధు గౌడ్, మండడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పదునెట్టెంబడి మహా పడిపూజ

*బీబీనగర్, నవంబర్ 22 (ప్రభాతవార్త):*



మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బండారి ఆగమయ్యగౌడ్, కుమారుడు కిషోర్ గౌడ్ ఇరువురి 18వ, పదు నెట్టెంబడి మహా పడిపూజ శనివారం ఘనంగా జరిగింది. మహా పడిపూజ కార్యక్రమంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, ప్రమోద్ కుమార్, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సంధి గారి బసవయ్య, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మన్నే బాలరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,, లోకదాసు ఉప్పలయ్య, సోమ ముత్యాలు, యువజన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, గురు స్వాములు, స్వాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ వివక్షత తగదు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*రామన్నపేట, నవంబర్ 22 (ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోళ్లలో మిల్లు యాజమాన్యాలు రాజకీయ ఒత్తిళ్లతో వివక్షత చూపడం తగదని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ఇంద్రపాలనగరం గ్రామవాసి మండడి సాగర్ రెడ్డి పండించిన పంటను కాంటాను వేసి మిల్లుకు పంపించిగా వారు తిప్పి పంపించడం పట్ల శనివారం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీకి చెందిన మండడి సాగర్ రెడ్డి పండించిన వడ్లను మిల్లు యాజమాన్యం వడ్లు కచ్చితంగా దించుకోవాల్సిందేనని ఆయన పట్టుబట్టారు. నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్న వడ్లు ఎందుకు దించుకోవడంలేదని ప్రశ్నించగా మిల్లు యాజమాని పైనుండి ఒత్తిడి ఉందని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల పంటను తీసుకోవద్దని తనకు ఆదేశించినట్టు ఆయన సమాధానం ఇవ్వడంపై చిరుమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అలాగే సివిల్ సప్లై



డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో వివక్షకు పాల్పడినా, రైతుల పంటల స్వీకరణలో ఆటంకాలు సృష్టించడం ఎట్టి పరిస్థితిలో సహించబోమని ఆయన హెచ్చరించారు. సదరు రైతు పండించిన పంటను రెండు గంటలలో దింపుకోకపోతే బి.ఆర్.ఎస్ పార్టీ నేతృత్వంలో కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి భువనగిరి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా గుడిపాటి నరయ్య

*తుంగతుర్తి, నవంబర్ 22, (ప్రభాతవా*



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి దివంగత నేత దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడు అయిన గుడిపాటి నరసయ్య నియామకం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. గుడిపాటి నరసయ్య ప్రస్థానం విప్లవ పార్టీలో ప్రారంభమై మాజీ మంత్రి దివంగత నేత దామోదర్ రెడ్డి ఆశీస్సులతో విప్లవ పంతాను వీడి జనజీవన స్రవంతిలోకి రావడం ఆనాటి ప్రభుత్వం నరసయ్యకు ఉపాధి కల్పించడం జరిగింది. ఆటో రిక్షా నడుపుతూ కాంగ్రెస్ పార్టీలో దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా పని చేస్తూ నాడు జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో దామోదర్ రెడ్డి ఆశీస్సులతో ప్రథమంగా జెడ్పిటిసిగా ఘన విజయం సాధించారు. 2001 నుండి 2006 వరకు జడ్పీటీసీగా కొనసాగారు తుంగతుర్తి మండల జెడ్పిటిసిగా కొనసాగుతూ దామోదర్ రెడ్డికి కుడి భుజంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేశారు .అనంతరం గాంధీభవన్ కు వెళ్లకుండానే దామోదర్ రెడ్డి ఆశీస్సులతో 2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా అసెంబ్లీ టికెట్ రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో నరసయ్య పరాజయం పాలయ్యారు. అనంతరం మరోమారు 2014 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రావడం జరిగింది కానీ రాజకీయ సమీకరణాల కూర్పులో భాగంగా ఉద్యమకారుడైన అద్దంకి దయాకర్ కు ఏఐసీసీ బీఫామ్ ఇవ్వడంతో నరసయ్యకు టికెట్ దక్కలేదు .అయినా పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నరసయ్య పని చేశారు నరసయ్య సతీమణి గుడిపాటి వెంకటరమణ 2013లో తుంగతుర్తి మండల సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ నంటిపెట్టుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన నరసయ్యకు ఏఐసిసి సూర్యాపేట జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం బడుగు బలహీన వర్గాలకు పార్టీ కోసం కృషి చేసిన వారికి న్యాయం జరిగిందని మాట వినపడుతుంది .పార్టీ కోసం పనిచేసిన వారిని ఎల్లప్పుడూ పార్టీ గుర్తిస్తుందని ఎంతోమంది పోటీపడిన సూర్యాపేట డిసిసి అధ్యక్ష పదవి దళితుడైన నరసయ్యకు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది

## రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**..జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

*వలిగొండ నవంబర్ 22 (ప్రభాత వార్త:*



రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బంది పడ్డారని ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందని మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది. ఇప్పటివరకు 1,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రైతుల ఖాతాలలో 80 కోట్లు రూపాయలు జమ చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు పడుతున్నాయని అన్నారు. టాబ్ ఎంట్రీ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించడం జరిగింది. పత్తి కొనుగోలు విషయంలో కొత్త విధానంలో స్లాట్ బుకింగ్ ఉన్నందున రైతులు అవగాహన చేసుకోవాలని మాయిశ్చరైజ్ చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ఆలస్యం జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి, ఎంఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం**

*బీబీనగర్, నవంబర్ 23 (ప్రభాతవార్త*



:పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని, ప్రజలు ప్రభుత్వ వైద్య వనరులపై నమ్మకం పెంపొందించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పిహెచ్‌సీ భవణం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని రేపటి నుండి వైద్య సేవలు కొత్త భవనంలో కొనసాగుతాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కాకుండా ప్రభుత్వ దవాఖానలను ఉపయోగించుకోవాలని, ప్రజలు ప్రభుత్వ వైద్య వనరులపై నమ్మకం పెంపొందించుకోవాలన్నారు. అర్హులైన అత్యాధునిక వైద్యులు పిహెచ్‌సిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రైవేటు దవాఖానలో చేసే వైద్యమే ఇక్కడ కూడా చేస్తారని ప్రజలు ప్రభుత్వ దవాఖానలలో వైద్య సేవలు పొందాలన్నారు. రోగులకు చికిత్సలో అంతరాయం లేకుండా వైద్యులు సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జడ్పీ సీఈఓ శోభారాణి, డిఎంహెచ్ఓ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిన్నీ, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ళ శ్యామ్‌గౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకి చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడి యాదవ్ లు డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడలో జరిగిన బిసి సంఘ సమావేశంలో వారు మాట్లాడుతూ రిజర్వేషన్లకు చట్ట భద్రత కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ మాట తప్పి బీసీలను మోసగిస్తుందన్నారు. రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓట్ల పరంగా వాడుకుంటూ అణచి వేస్తున్నాయని ఆరోపించారు. 5 శాతం కూడా లేని అగ్రవర్ణాల్లో పేదలను గుర్తించకుండా 10శాతం రిజర్వేషన్లు కల్పించిన



కేంద్రం 60 శాతానికి పైగా ఉన్న బీ సీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించకపోవడం అగ్ర వర్ణాల కుట్ర అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్స్ ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలి లేకపోతే, రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే ని కూడా రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్ గౌడ్, జక్క నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, నరసింహా, శంకర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు




## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు గాయాలు

మాడుగులపల్లి, నవంబర్ 22ప్రభాత వార్త మండలంలోని, కల్వలపాలెం గ్రామానికి చెందిన, చిట్లేంకి సైదులు, సరిత దంపతులు కట్టంగూర్ బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా, విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారి పై, ఇస్మాయిల్ పల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్లేంకి సైదులు మృతి చెందగా, భార్య సరిత తీవ్ర గాయలతో చికిత్స పొందుతున్నట్లు, స్థానికులు తెలిపారు. సైదులు మృతి తో గ్రామం లో విషాదం నెలకొన్నట్లు, బంధువులు స్థానికులు తెలిపారు.

## పారదర్శకంగా చీరెల పంపిణీ చేపట్టాలి.

సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్.

మిర్యాలగూడ, నవంబర్ 22. ప్రభాతవార్త :.

మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి అన్నారు. శనివారం తమ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ గోదాములో ఉన్న సుమారు లక్ష పదివేల చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు గ్రామ సంఘాల ప్రాతిపదికన సంఘంలోని సభ్యులతో పాటు, సభ్యులు కానీ వయోజనమైన మహిళలందరికీ పంపిణీ చేసేందుకు 55,945 చీరలను అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళాభివృద్ధి కొరకు ప్రభుత్వం



అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో సత్యనారాయణశర్మ, మిర్యాలగూడ తహశీల్దార్ శ్రీరాముల సురేష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ కృష్ణయ్య, డిపిఎం ఎన్. సోమయ్య, ఏపీఎంలు గుంటి దిలీప్ కుమార్, కృష్ణమూర్తి, నిజాముద్దీన్, మధు, జానకి, సీసీలు వినీల, హైమావతి, విజయ కుమారి, కవిత, రాజేష్ తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయాలి

మిర్యాలగూడ. నవంబర్ 22 ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు జరగబోతున్నాయని, ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు నిరంతరం ప్రజల్లో ఉండే కార్యకర్తలు ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకుంటే గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పాలకులు అవలంభిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్, టూటౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు డబ్బాతో సబ్ కార్యాలయం ఎదుట వృద్ధ తల్లి ధర్నా

మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త

తన పోషణ బాగోగులు చూసుకునే విధంగా న్యాయం చేయాలని వృద్ధ మహిళా తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పురుగుల మందు డబ్బాతో శనివారం రాత్రి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన సంఘటన చోటు చేసుకుంది. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన ఉప్పతల సుగుణ తన కొడుకు తనకున్న ఎకరం 10 గుంటల వ్యవసాయ పొలం రాయించుకుని తనను ఇంటినుంచి గెంటేసినట్లు తెలిపారు. న్యాయం కోసం జిల్లా కలెక్టర్కు ఎస్పీకి, సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. న్యాయం కోసం ఎక్కడికి వెళ్లినా అధికారులు స్పందించక పోవడంతో చనిపోవాలని నిర్ణయించుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న వ్యవసాయ పొలం



కూడా రాయించుకొని కొడుకు తనను పోషించడం లేదని చెప్పారు. వయోవృద్ధుల చట్టం కింద తన భూమిని, ఇంటిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ సురేష్ కుమార్ విచారించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు.

## ఘనంగా పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

దేవాలయాలలో పూజలు, అన్నదానాలు

చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి, దండు మల్కాపురం గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవం వేడుకలను చౌటుప్పల్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన దేవాలయాలలో రాజు గౌడ్ దంపతుల పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి కేకులను కట్ చేశారు. అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు అన్నదానం చేశారు. కేక్ ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ పుణ్యలింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మానాన్న అనాధల పుణ్యక్షేత్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనాధలకు





అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ గౌడ్, అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు కాంసెట్టి భాస్కర్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, పాశం సంజయ్ బాబు, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగె బాలకృష్ణ, కంచరకుంట్ల రాంరెడ్డి, ఊడుగు రమేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, దేప రాజు, పస్తం గంగారాములు, పోలోజు శ్రీనివాస చారి, గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, పబ్బు శ్రీకాంత్, బొంగు శ్రీను, ఊదరి నరసింహా, వర్కాల కుమార్, ఎండి ఎజాస్ లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అయ్యప్ప మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

జవ్వాజి సత్యనారాయణ యాదవ్

మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాత వార్త



రానున్న రబీ సీజన్లో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజి సత్యనారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష ్యల్ల, ముందస్తు ప్రణాళిక లేక ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా అందలేదన్నారు. దానికి తోడు యూరియా కూడా పక్కదారి పట్టిందని ఆరోపించారు. గత సమస్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో రైతులకు యూరియా సరఫరా చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలు ఫర్టిలైజర్ షాపులలో ఎటువంటి అవ కతవకలు చోటు చేసుకోకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కర్ర దామోదర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్ ఉన్నారు.

## కార్మికుల హక్కులు కాలరాసేందుకే కొత్త చట్టాలు



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 22, ప్రభాత వార్త :
దేశంలో కార్మికుల హక్కులను కాలరాసి నూతన చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యల్క సోమయ్య గౌడ్ అన్నారు. శనివారం సిఐటియు కార్యాల యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లు పూర్తిగా కార్మికుల సంక్షేమం కు పూర్తిగా వ్యతిరేకం అన్నారు. వెంటనే ఈ చట్టాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 25న సూర్యా పేట జిల్లా కేంద్రంలో జరిగే సిఐటి యు జిల్లా నాలుగో మహాసభల ను జయప్రదం చేయాలని కోరా రు. జిల్లాలోని సిఐటియు అను బంధ రంగాల కార్మికుల 250 మంది ప్రతినిధులు రాష్ట్ర నాయ కత్వం ఈ మహాసభల్లో పాల్గొని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుంద న్నారు. ఈ సమావేశంలో కొమర రా జు, పద్మ, నకిరేకం టి అంజయ్య, కంచుపాటి రాం బాబు, షేక్ నాగుల్ మీరా ఉప్ప తల నరేష్, వేముల నాగమ్మ, కలకొండ వీరస్వామి, శ్రీనివాస్, తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా కోశాధికారిగా తాళ్ల నరేందర్ రెడ్డి

నేరేడుచర్ల నవంబర్ 22 ప్రభాతవార్త
భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారిగా నేరేడుచర్ల చెందిన తాళ్ల నరేందర్ రెడ్డిని జిల్లా బిజెపి అధ్యక్షురాలు జిల్లా శ్రీలత రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, నరేందర్ రెడ్డి గతంలో పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా పని చేశారు ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకముతో జిల్లా కోశాధికారిగా నియమించినందుకు పార్టీ అభివృద్ధి కోసం, రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి అభివృద్ధిలో విజయం కోసం కృషి చేస్తానని పార్టీ ఆదేశించే కార్యక్రమాలను నిబద్ధతతో,



నిజాయితీతో, శ్రద్ధతో నిర్వహిస్తానని పేర్కొన్నారు, తన నియమించిన జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి కి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, తాళ్ల నరేందర్ రెడ్డి నియామకం పట్ల స్థానిక బిజెపి, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు

## పంచాయితీరిజర్వేషన్ల పై నేడు సమావేశం!!

హుజూర్‌నగర్ రూరల్,నవంబర్ 22,ప్రభాతవా
గ్రామ పంచాయితీ వార్డులు, మహిళ రిజర్వేషన్ డ్రా పద్ధతి ద్వారా కేటాయింపునకు సంబంధించి ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు హుజూర్ నగర్ మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి శనివారం ప్రకటన ద్వారా తెలిపారు.కావున హుజూర్ నగర్ మండలానికి సంబంధించిన అన్నీ రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొనాలని తెలిపారు.

## హుజూర్ నగర్ కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల మంజూరు

హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్ 22 ,ప్రభాతవార్త.
హుజూర్ నగర్ కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 142 ద్వారా శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల మంజూరే కాకుండా న్యాయమూర్తులను, తగిన సిబ్బందిని కూడా ప్రభుత్వం నియమించినట్లు ఆయన తెలిపారు. కాగా సుమారుగా గత శతాబ్ద కాలంగా హుజూర్ నగర్ లో ఒక్క న్యాయస్థానమే ఉండేది. దానిని అప్పట్లో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుగా పిలిచేవారు. కాలానుగుణంగా ఆ న్యాయస్థానం పేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గా మార్చబడింది. సాముల రామిరెడ్డి బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తర్వాత ఆయన విశేష కృషి చేసి హుజూర్ నగర్ కు సీనియర్ సివిల్ జడ్జి, రెండవ అదనపు జిల్లా జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలను మంజూరి చేయించ గలిగారు. అలాగే తన పట్టు విడవకుండా హుజూర్ నగర్ కు మరొక రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను కూడా మంజూరి చేయించడంలో ఆయన సఫలీకృతుడు అయ్యాడు. దీనితో హుజూర్ నగర్ లో న్యాయస్థానాల సంఖ్య ఆరుకు పెరిగింది. ఇక్కడ ఆరుగురు న్యాయమూర్తులు వారి వారి న్యాయస్థానాలలో కేసులను విచారించనున్నారు. తన విన్నపాన్ని మన్నించి రెండు అదనపు జూనియర్ సివిల్ కోర్టుల మంజూరు కి సహకరించిన స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కోర్టుల మంజూరి పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



నేరేడుచర్ల నవంబర్ 22 ప్రభాతవార్త
నేరేడుచర్ల మున్సి పాలిటీ పరిధిలోనిపీఎంశ్రీజిల్లాపరిషత్ఉన్నతపాఠశాల, మండలపరిధిలోనిప్రాథమిక పాఠశాలలలో విద్యా నభ్యసిస్తున్న పేద విద్యార్థుల కు ఇంద్మూరు గ్రామానికి చెందిన షికాకోళ్ల శ్రీనివాస్ పద్మ దంపతులు 300 పైన విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను విరాళంగా ఇవ్వగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు అందజేశారు, ఇదే కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు ఆర్ శౌరి ఎన్ వెంకటేశ్వర్లు ఎం నాగమణి భానుమతి అన్నపూర్ణ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై సత్యనారాయణ రెడ్డి ఆర్ సీనయ్య అక్కయ్య బాబు చందమల్ల వెంకన్న తదితరఉపాధ్యాయునిఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణములు

మేళ్ళచెర్వు నవంబర్ 22 ప్రభాత వా



స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియానగర్ శ్రీకోదండరామ స్వామి ఆలయాలలో శనివారం శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణములు అభిషేకములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణరాజు వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులుతో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## ఆరున్నర అడుగుల కొండచిలువ హతం..

హుజూర్ నగర్ రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త.



.మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో ఓ రైతు పొలం కోస్తుండగా కనిపించిన కొండచిలువను హతమార్చిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం వేపల సింగారం గ్రామంలో మర్రి వాగు డొంక సమీపంలో సారెడ్డి జగన్మోహన్ రెడ్డి తన వరి పొలాన్ని కోత మిషన్ సహాయంతో కోస్తుండగా మిషన్ ఆగిపోయింది. కోత మిషన్ డ్రైవర్ కిందకు దిగి మిషన్ ను పరిశీలిస్తుండగా ఒక్కసారిగా కొండచిలువ కనిపించింది. వెంటనే పక్కనున్న రైతులకు సమాచారం చెప్పడంతో వారు కర్రలతో కొండచిలువను కొట్టి హతమార్చారు. కొండచిలువ సుమారు ఆరున్నర అడుగులు ఉన్నట్లు రైతులు తెలిపారు. పొలాల పక్కనే కొండలు, గుట్టలు ఉన్నందున విష సర్పాలు, కొండచిలువలు ఉండే అవకాశం ఉందని రైతులు, గ్రామస్తులు తమ పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని రైతులు సూచించారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. నవంబర్22 ప్రభాతవార్త:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## జిల్లాలో 191516 ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

నేరేడుచర్ల నవంబర్ 22 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకు 191516 ఇందిరా మహిళా శక్తి చీరలు మంజూరు చేయగా పంపిణీ చేయడానికి అధికారులు సన్న హాలు చేస్తున్నారు, ప్రభుత్వం సమ భావన సంఘం మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు మంజూరు చేయగా నేడు మండలాలకు చేరుకోగా అధికారులు గ్రామాల వారీగా తరలిస్తున్నారు, ఆయా గ్రామపంచాయతీలో పంపిణీ ప్రారంభోత్సవం చేసిన అనంతరం



సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలు అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు, జిల్లాలో హుజూర్నగర్ మండలానికి 6236 చీరలు, గరిడేపల్లికి 12107, నేరేడుచర్లకు 7016, పాలకీడుకు 6107, మఠం పల్లి కి 9806, చింతలపాలెం 5261, మేళ్లచెరువు 7433, చిలుకూరు 9205, కోదాడ 8958, అనంతగిరి 7328, మునగాల 10959, నడిగూడెం 7044, మోతె 10372, చివ్వెంల9413, పెన్ పహాడ్ 9456, సూర్యాపేట 9532, ఆత్మకూరు ఎస్ 12132, నూతనకల్ 7647, మద్దిరాల 6732, తుంగతుర్తి 9394, జాజిరెడ్డిగూడెం 6922, నాగారం 7173, తిరుమలగిరి 5283 చీరలు మంజూరు కాగా అధికారులు సమభవన సంఘ మహిళలకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు

## నేడు మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ల డ్రా

నేరేడుచర్ల నవంబర్ 22 ప్రభాతవార్త
నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 23 న ఉదయం 9.30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష , కార్యదర్శుల సమక్షంలో గ్రామ పంచాయతీ ల వార్డ్ సభ్యుల 50!! మహిళా రిజర్వేషన్ డ్రా తీయనున్నట్లు సకాలంలో హాజరు కావాలని ఎండిఓ సోమ సుందర్ రెడ్డి కోరారు

## మాదకద్రవ్యాలతో ఉజ్వలభవిష్యత్తు కోల్పోవద్దు



నేరేడుచర్ల నవంబర్ 22 ప్రభాతవార్త
విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలతో ఉజ్వల భవిష్యత్తు కోల్పోవద్దని ప్రజా కళాకారులు బాధ నరసయ్య కోరారు, ఆయన శనివారం నెరెడుచర్ల జిల్లా పరిషత్ ఉన్న ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగంపై కలిగే అనర్థాలపై ఆటపాటల ద్వారా అవగాహనకల్పించారుమాదకద్రవ్యాలు వినియోగం వల్ల యువత పెడదారి పడుతుందని గంజాయి తాగటం మూలాన జీవితాన్ని కోల్పోతున్నారని నేటి సమాజంలో ఎదుర్కొంటున్న ఆటుపోట్లనుఎదుర్కోవలెని సక్రమంగా విద్యనభ్యసించడం వలన ఉన్నత శిఖరాల వైపు ప్రయాణించటానికి మంచి అవకాశం అని మొక్కలను మనం పెంచితే అవి మనల్ని కాపాడతాయని సెల్ ఫోన్ మూలాన సమయం ఎలా వృధా అవుతుందో పాట మాట రూపంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో దప్పు కళాకారుడు అమరారపు సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పాఠశాలకు వంట గ్యాస్ అందజేత..

హుజూర్ నగర్ రూరల్ ,నవంబర్ 22 ప్రభాతవార్త
మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేందుకు వంట చెరుకు ఎదురవుతున్న ఇబ్బందులు గమనించి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎర్ర వెంకటేశ్వర్లు పాఠశాలకు రూ 10 వేల విలువ గల వంటగ్యాసును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ , పాఠశాప్రధానోపాధ్యాయులు సైదా నాయక్ , వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యుద్ధ పాతిపదికన గుండ్ల గూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలి



**ఆలేరు, నవంబర్ 22,ప్రభాతవా**

యుద్ధ ప్రాతిపదికన గుండ్ల గూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని పూర్తి చేయాలని బిజెపి ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.గుండ్లగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని బిజెపి ఆధ్వర్యంలో గుండ్ల గూడెం గేటు వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం రెండవ రోజుకు చేరుకుంద. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గుండ్ల గూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల్లో దాదాపు 8వేల మంది ప్రజలు ఉన్నారు. గతంలో జాతీయ రహదారిగా ఉన్నప్పుడు వందలకొద్దీ వాహనాలు ఈ దారి గుండా వెళ్లేవి గేటు కారణంగా 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య వైద్యం ఉద్యోగం తోపాటు ఇతర అవసరాల కోసం వందల మంది ఈ గేటు ద్వారా ప్రయాణం చేస్తున్నారు. గేటు ప్రతి పది నిమిషాలకు ఒకసారి గేటు పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పరీక్ష టైంలో విద్యార్థులు గేటు కారణంగా సమయానికి విద్యాసంస్థలకు చేరుకోలేకపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కి వెళ్లేవారు గేటు పడడంతో సమయానికి ఆసుపత్రికి వెళ్లలేక ఇప్పటికే చాలామంది మృతి చెందారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం లేదు దీంతో జాప్యం జరుగుతుంది. ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు చొరవ చూపి తొందరగా అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షకు గుండ్లగూడెం పటేల్ గూడెం శివ లాల్ తండా శ్రీనివాసపురం గ్రామాల మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు శేషత్వం అమరేందర్ ఎలగల వెంకటేష్ ఆయా గ్రామాలకు అధ్యక్షులు మైదం రాంప్రసాద్ బైరి మహేందర్ గౌడ్ గాదె వాసు జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్ బందెల సుభాష్ బడుగు జాంగిర్ కంతుల శంకర్ గిరబోయిన పరుశరాములు కొత్తపెల్లి శివ చౌడబోయిన సంతోష్ కంసాని బన్నీ శ్రీకాంత్ ప్రసాద్ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గీతన్నల రణభేరి బహిరంగ సభ విజయవంతం చేయాలి..



**ఆలేరు, నవంబర్ 22,ప్రభాతవా**

ఈనెల 28న తేదీన సూర్యాపేటలో జరిగే గీతన్నల రణబేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, రాష్ట్ర నాయకులు మోరిగాడి చంద్ర శేఖర్ అన్నారు.శని వారం ఆలేరు మండల కేంద్రంలో మహాసభల కర పత్రం కల్లు గీత కార్మిక సంఘం నాయకులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘమ ని,ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్ గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సి న పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలన్నారు.నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొరకొప్పుల కిష్టయ్య ,నల్లమాస తులసయ్య , సూదగాని పరుశ రాములు,మిట్ట శంకరయ్య,ఉప్పలయ్య అనిల్,గణేష్,శ్రీకాంత్ , అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు టాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు పూర్తిచేయాలి



**మోటకొండూర్, నవంబర్ 22, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు చేసిన వివరాల టాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మోటకొండూర్ మండలం లోని కాటేపల్లి గ్రామంలో ఐ కే పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనికి చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, కేంద్రంలో ఇంకా ఎంత ధాన్యం ఉందని అడిగి తెలుసుకున్నారు. తరచూ తేమ శాతం పరిశీలించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ పూర్తయిందా అని అడిగి ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసిన రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు సరిపడా లారీలు వస్తున్నయా అని అడిగి తెలుసుకున్నారు. కొను గోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీ ల ద్వారా మిల్లులకు తరలించాల న్నారు. రైతులను ఏమాత్రం ఇబ్బం ది పెట్టొద్దన్నారు.రైతులు దళారు లను నమ్మి మోసపో వద్దన్నారు. చివరిగింజ వరకు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

# లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**రాజాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :**

పేదల పక్షాన నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారుభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న,ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26 న,ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పశ్య పద్మ రాజాపేట నుండి శనివారం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సీపీఐ వందేళ్ల చరిత్రను ప్రజానీకానికి చాటెందుకు,100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15 న, గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాత 8వ రోజు శనివారం జాత రాజపేటకు చేరుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులు జాతాకు డప్పులు, బైకు ర్యాలీతో పెద్ద ఎత్తున స్వాగతం పలికి,జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులరాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి నరేంద్ర ప్రసాద్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పలయ్య ను పూలమా లలతో సన్మానించారు. అనంతరం గెస్ట్ హౌస్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గాంధీ విగ్రహం వరకు కొనసాగింది మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభకు జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ,సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, వలి ఉల్లా ఖాదిరి, నరేంద్ర ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయలు మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, బండి జంగమ్మ, చిగుర్ల లింగం పేరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు కల్లేపల్లి మహేందర్ బాబురి శ్రీధర్, మూల పోచయ్య ఇంజా హేమలత, జంగా అంజయ్య దయ్యాల సిద్ధులు గోల్లూరి రాములు ఎడ్ల ప్రభాకర్ చెక్కిళ్ల రాజు నరసింహా దస్తగిరి కర్నాటి రాజేష్ రచ్చ నరసింహ, ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




# గ్రామీణ వైద్యున్ని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్



**తుర్కపల్లి ,నవంబర్ 22 ప్రభాతవా**

త్తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు చిలివేరు రవి ఇటీవల హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బానోతు బిచ్చు నాయక్, జర్నలిస్టులు పత్తిపాటి రమణాకర్, కర్రే రాజ్ కుమార్ ,ఆరే నరసింహులు, మాన్నె చంద్రమోళి, కోట సురేష్, భూక్య రమేష్ నాయక్, రాగుల శ్రీను పాల్గొన్నారు

# రాబోయే పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జెడ్పి సీఈవో పరిశీలన



**ఆలేరు, నవంబర్ 22, ప్రభాతవా**

ర్తాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా ప్రజా పరిషత్ సీఈఒ శోభారాణి గురువారం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె, ఎన్నికల పనులు నిబంధనలు, ఎలాంటి లోపాల్లేకుండా అత్యంత జాగ్రత్తతో చేపట్టాలని సూచించారు.వార్డుల రిజర్వేషన్లు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఓటర్ల జాబితాల ఖరారు వంటి అంశాల్లో ఎటువంటి నిరక్ష ్యల్లి చోటు చేసుకోకూడదని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీ ఓ అనురాధ, పంచాయతీ కార్యదర్శి శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మోటకొండూర్, నవంబర్ 22, ప్రభాతవార్త:**

మండలంలోని కాటేపల్లి గ్రామంలోని గాయత్రి కాటన్ ఇండస్ట్రియల్ లోని సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమం తరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోజు వారీగా ఎన్ని స్లాట్ లు బుక్ అవుతున్నాయ ని, ఎంత మంది రైతులు కేంద్రాలకు పత్తి తీసుకొని వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అందులో తేమ శాతం వచ్చిన పత్తి ఎంత ఉంటుం దని అడిగి తెలుసుకున్నారు.కొను గోలు కేంద్రాలకు పత్తి తెచ్చేందుకు స్లాట్ బుక్ చేసుకునేందుకు కొత్త యాప్ వచ్చినందున రైతులు అవగాహన కలిగి మాయిశ్చర్ వచ్చిన వెంటనే స్లాట్లు బుక్ చేసు కొని మద్దతు ధర పొందాలన్నారు. ఇప్పటి వరకు ఎంత పత్తి కొనుగోలు చేశారు అని రిజిస్టర్ లు తనిఖీ చేశారు.రైతులను ఎలాంటి ఇబ్బం దులు పెట్టొద్దన్నారు. రైతుల ఖాతా లో డబ్బులు వెంటనే పడేలా నిర్వా హకులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపిక

సూర్యాపేట టౌన్, నవంబర్ 22, (ప్రభాతవార్త):

నల్గొండ లోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన క్రికెట్ సెలక్షన్స్ లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించబడుతున్న ఎం ఎస్ కె ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న 12 మంది క్రీడాకారులు వివిధ కేటగిరీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిలో అండర్ 14 విభాగంలో జిల్లేపల్లి కనిష్క్, యర్రంశెట్టి రిశాంక్, కౌశిక్, తరుణ్ అండర్ 16 విభాగంలో ఎండి ఆహిల్ పాల్, అఖిలేష్ యాదవ్, కుశ్లేశ్వర్, అండర్ 19 విభాగంలో విష్ణు, శివ, ధనుష్ పుష్కర్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో పల్లవి మొత్తం 12 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ హెడ్ కోచ్ షేక్ ఉస్మద్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మాజీ భారతీయ క్రికెట్ సెలక్టర్ భారతీయ క్రికెట్ టీం



వికెట్ కీపర్ ఎమ్మెస్ కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రికెట్ అకాడమీ మారుమూల ప్రాంతంలో క్రీడాకారుల్లో ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కోచ్ విద్యార్థులు పాల్గొన్నారు....

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల అమలు ను ఉపసంహరించుకోవాలి

..నూతనకల్.. నవంబర్ 22 (ప్రభాతవార్త.

.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. లేబర్ కోడ్ ల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శనివారం ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు.కోడ్ ల అమలు మూలంగా కార్మికులు తమ హక్కులను పూర్తిగా కోల్పోతారని,విచ్చలవిడి దోపిడీకి గురవుతారని,కార్పొరేట్ యాజమాన్యాల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు.వెంటనే లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్



చేశారు.ఉద్యోగ భద్రతను కోల్పోతున్న వేలాదిమంది కార్మికులు ఈ చట్టాలు రద్దయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు నకిరేకంటి సైదులు,మూరగుండ్ల వెంకన్న,నాగమ్మ,రవి,వెంకన్న, మల్సూ ర్,ప్రభాకం ్,పద్మ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బొంత శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 22,(ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, తాడువాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన బొంత శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బొంత శ్రీనివాస్ రెడ్డి 18వ వర్ధంతిని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంత శ్రీనివాస్ రెడ్డి డివైఎఫ్ఐ కోదాడ డివిజన్ అధ్యక్షుడిగా, మునగాల మండలం తాడువాయి గ్రామ సింగిల్ విండో చైర్మన్ గా పనిచేస్తూ నిరుద్యోగ యువతీ, యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలు





నిర్వహిస్తున్న బొంత శ్రీనివాస్ రెడ్డిని దారుణంగా హత్య చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, నాయకులు పంతంగి గోపయ్య పాల్గొన్నారు.

## బాల బాలికల విజేతలకు బహుమతులు



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 2 (ప్రభాత వార్త)

బాల బాలికల ప్రతిభను వెలికితీయడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష ్యంగా బాలల దినోత్సవం సందర్భంగా జాజిరెడ్డిగూడెంలో వివిధ ప్రతిభా పోటీలు నిర్వహించబడ్డాయి. గ్రామ మండలంలోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విజేతల కోసం బహుమతి ప్రధానోత్సవం నవంబర్ 22, 2025న జడ్పిహెచ్ఎస్ జాజిరెడ్డిగూడెం పాఠశాలలో జరిగింది. మొత్తం 60 మంది విజేతలకు బహుమతులు మరియు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమం జాజిరెడ్డిగూడెం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (జవా – జాజిరెడ్డిగూడెం విద్యార్థి అలూమిని అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించి, ప్రభుత్వ పాఠశాలల విద్యా అభివృద్ధికి దోహదం చేస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి నాగారం సిఐ నాగేశ్వర్ రావు, అర్వపల్లి ఎస్ఐ సైదులు, ఎంఈఓ శ్రీకాంత్, ఎంఈఓ బింగి బాలు నాయక్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కోఆర్డినేటర్ బింగి కృష్ణమూర్తి, రిటైర్డ్ వ్యాయమ ఉపాధ్యాయుడు ఎల్లంల కోమిరెల్లి, సుతారాపు అనిల్ కుమార్, సుతారాపు సోమశేఖర్, రెండు పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కొరపిడత నరేష్, శిగ శ్రీను, కొణతం జగన్నాధం, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబాల కోసం స్వియరక్షన జాగ్రత్తలు తప్పనిసరి

సూర్యాపేట, నవంబర్ 23,(ప్రభాతవార్త:

రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది, దీనిలో భాగంగా రాత్రి బవళ్ళ పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తుంది, రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం, గ్రామీణ రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేయడం లాంటి



చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తో కలిసి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 65 కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్ జంక్షన్ ను పరిశీలించారు. వాహనాల యొక్క వేగం, ప్రజల రాకపోకలు, రోడ్డు క్రాసింగ్, ఇంజనీరింగ్ లోపాలు, లైటింగ్ ఏర్పాట్లు, బారికేడ్ ల ఏర్పాటు మొదలగు అంశాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ నిరంతరం ప్రజల రక్షణలో కృషి చేస్తుంది, ప్రజాభద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తపనతో ముందుకు వెళ్తున్నామని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద స్థానిక ప్రజలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాద స్థలాల వద్ద స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉంటూ రోడ్లు దాటాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులపై వాహన నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని, రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయద్దు అని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా 43 రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష, ప్రతి ప్రయాణం సురక్షి తంగా గమ్యం చేరాలని కోరారు.

# సూర్యాపేట వార్త

## బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా అనంతుల

తిరుమలగిరి నవంబర్ 22 (ప్రభాతవార్త



బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక ఉద్యమ నాయకుడు ప్రజా గాయకుడు ధూంధాం లో ఆటపాటలతో అలరించే నాయకుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ను నియమించారు ఈయన ఉద్య మంలో మరుకుగా పాల్గొని రాష్ట్రంలోని ధూమ్ దాం లో అనేక ప్రోగ్రాముల ద్వారా ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించిన శేఖర్ను ఈనాడు బిసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా అవకాశం దక్కిందన్నారు నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు బీసీలను బలోపేతంలో తన వంతు పాత్రతో నిర్వర్తిస్తానని ఆయన అన్నారు తెలంగాణ శేఖర్ ధూంధాం శేఖర్ అంటే తెలంగాణ రాష్ట్రంలో తెలియని వాళ్ళు ఉండాలని ఆయన తెలిపారు బీసీల కోసం తన వంతుగా శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన చెప్పారు నాకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణ కార్మిక సమాఖ్య సభను విజయవంతం చేయాలి

నాగారం నవంబర్ 22 (ప్రభాత వార్త.

నవంబర్ 27న హైదరాబాద్ లోని ఇందిర పార్క్ వద్ద కార్మికుల హక్కుల కోసం జరిగే మహా గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మస్తాన్ పిలుపునిచ్చారు. శనివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత సంఘటిత కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అన్ని సామాజిక వర్గాల కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి యాదగిరి దేవరకొండ మురళి చిప్పలపల్లి నర్సయ్య మల్లెపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల కోసం ఇసుక రీచ్‌ల పరిశీలన

జాజిరెడ్డిగూడెం, నవంబర్ 22 (ప్రభాత వార్త)

ఇసుక పన్ను పాలసీ అమలు నేపథ్యంలో ఇసుక రవాణాపై పర్యవేక్షణను బలోపేతం చేయడానికి అధికారులు శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాగారం సిఐ నాగేశ్వర్, నాగారం తహసీల్దార్ హరి కిషోర్ శర్మ, అర్వపల్లి తహసీల్దార్ శ్రీకాంత్ సిబ్బందితో కలిసి తుంగగూడెం, పెరబోయినగూడెం ఇసుక రీచ్‌లను సందర్శించారు.చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలను పరిశీలిస్తూ రవాణా మార్గాలు, లోడింగ్ పాయింట్లు, వాహనాల కదలికలపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలను వేగవంతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

జాజిరెడ్డిగూడెం, నవంబర్ 22 (ప్రభాత వార్త)



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా రామన్నగూడెం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ వార్డ్ వారీ పోలింగ్ కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లపై అధికారులు వివరాలు సేకరించారు. వారి వెంట ఎంపీడీఓ ఝాన్సీ, ఎంపీవో గోపి, కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

:నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట నవంబర్ 22 ప్రభాతవార్త*



గ్రామల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రామన్నపేట మండలంలోని వెల్లంకి 10 లక్షలు, సిరిపురం 12 లక్షలతో అంగన్వాడీ భవనం, 15 లక్షలతో సీసీ, భోగారం గ్రామంలో రూ.5 లక్షలు, నీర్నేముల గ్రామంలో 30లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జెపి గార్డెన్లో కళ్యాణ లక్షి ్మ చెక్కులు, ఇందిరమ్మ చీరల పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వమని, మహిళలకు అన్ని రంగాల్లో



ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. ఇందిరమ్మ పేరుతో సిరిసిల్లలో నేసిన నాణ్యమైన చీరలు అందించి మహిళలను గౌరవిస్తుందని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల పేరుతో, బతుకమ్మ చీరల పేరిట అనేక అక్రమాలు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 7000 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్రంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి నాగిరెడ్డి, చౌటుప్పల్ అర్డిఒ శేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, గంగుల రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకృష్ణ, బొడ్డు సురేందర్ రావు, మేడి రవిచంద్ర, గాదె శోభారాణి, గుత్త నర్సిరెడ్డి, పెద్దబోయిన వెంకటేష్, ఎండి జమీరుద్దీన్, ఎర్ర శేఖర్ గౌడ్, కూనూరు సాయికుమార్, రామచంద్ర రెడ్డి, అయిలయ్య, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## చౌటుప్పల్ వార్త



## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకే ప్రాధాన్యం

*అడ్డగూడూరు, నవంబర్ 22 ప్రభాతవార్త:*



ఇందిరమ్మ రాజ్యంలో మహిళల పేరుతోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ శక్తి చీర పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ రాజ్యంలోనే మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ చీర , వారి కోసం పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చీర పెట్టి ఆడబిడ్డలను గౌరవించడం మన సాంప్రదాయమన్న అన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు చీర అందించాలని స్వయం సహాయక సంఘాలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, పీడీ నాగిరెడ్డి, అడిషనల్ పీడీ సురేష్, డిపిఎం వెంకటేష్, తహసిల్దార్ శేషగిరిరావు,ఏపిఎం కలమ్మ, సీసీలు, వివోఏలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై రాజకీయాలు చేయడం మానుకోవాలి

రాష్ట్ర సహాయ కార్యదర్శి బూరుగు స్వప్న

*భువనగిరి రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం శ్రీ విద్య, ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడీలకే అప్పజెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయలు వేతనం చెల్లించాలని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బూరుగు స్వప్న డిమాండ్ చేశారు.శనివారం భువనగిరి సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడీ యూనియన్ నాలుగవ జిల్లా మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీవిద్యను, ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడి సెంటర్స్ లో నిర్వహించకుండా ప్రభుత్వ పాఠశాలలకు అప్పజెప్పిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయలు చెల్లించకుండా అంగన్వాడీల పట్ల కర్కషంగా వ్యవహరిస్తూ పోలీసు నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు రమాకుమారి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో




అంగన్వాడీలు చేసిన ఉద్యమాలను వివరించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించడమైనది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష్ణల ఆధ్వర్యంలో 17 మందితో ఆఫీస్ బేరర్స్ 37 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గంగుల రమ, సరిత, పద్మబాయి, వసంత, లక్షి ్మ, జంగమ్మ, శ్యామల, అనిత, భాగ్య, నాగమణి, భువనేశ్వరి, పద్మ, మంజుల, సునీత, రాధిక, ధనమ్మ, శోభ, భాగ్యలక్షి ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ వైస్ చైర్మన్‌గా చంద్రశేఖర్

*అడ్డగూడూరు, నవంబర్ 22 ప్రభాతవార్త:*

తెలంగాణ బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్‌గా మండలంలోని చౌల్లరామారం గ్రా మానికి చెందిన తెలంగాణ ఉద్యవ ుకారుడు అనంతల చంద్ర శేఖర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. వైస్ చైర్మన్ గా ఎన్నికైన చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయరంగంలో 42 రిజర్వేషన్ల అమలుకు పోరాడుతానన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

: ప్రభుత్వ విప్ బీర్ల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన...

*బొమ్మలరామారం నవంబర్ 22 ప్రభాతవార్త :*

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష ్యమని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని పకీరిగూడెం, నాగినేనిపల్లి గ్రామాలను పర్యటించిన అయినా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం పాల్గొని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం పాలనలో బొమ్మలరామారం మండలం అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలను, తెలుసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నానన్నారు. మండల జరుగుతున్న రోడ్డు పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రోడ్లు లేని మిగతా గ్రామాలకు రోడ్లు వేయడమా లేదా, ఉన్న రోడ్లకు రెన్యువల్ చేసే విధంగా ఆర్ అండ్ బి అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని ప్రతిపాదనలతో మంజూరు చేసే విధంగా కృషి చేస్తున్నా అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి కూడా రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదల కుటుంబాలు సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైంది గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని.. త్వరలోనే రెండో విడత ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. హాజీపూర్, మైసిరెడ్డిపల్లి, తిరుమలగిరి, నాగినిపల్లి గ్రామాల రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నాగిని పల్లి గ్రామంలో 1 ఎకర.స్థలంలో 4 కోట్ల రూపాయల తో మంజూరైన 33( సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం చేశారు. మేడిపల్లి నుండి పకీరు గూడెం గ్రామాల మధ్యన నిలిచిపోయిన డబల్ రోడ్డు నిర్మాణం కోసం డి ఎం ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన ఒక కోటి 70 లక్షల రూపాయలతో నిర్మాణం పనులకు, నాగినిపల్లి గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ఎన్ఆర్ఐజీఎస్ ద్వారా 20 లక్షలు, సి ఆర్ ఆర్ నిధుల ద్వారా గ్రామంలో సిసి రోడ్ నిర్మాణం కోసం 8 లక్షల రూపాయలు,అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరైన 8 లక్షల రూపాయలతో గ్రామంలో పనుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీను నాయక్, నాయకుడు జంగారెడ్డి, చీర రాజేశ్వర్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, తో పాటు పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు.



## నిరుపేద కుటుంబానికి కందిమల్ల ఆర్థిక సహాయం

*రామన్నపేట, నవంబర్ 22 ప్రభాతవార్త*

మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన ముత్యాల లింగయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. మృతునిది నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన వ్యవస్థాపకులు కందిమల్ల గోపాల్ రెడ్డి పంపించిన ఆర్థిక సహాయాన్ని శనివారం బాధిత మృతుడి కుటుంబానికి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన సభ్యులు అందించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన నాయకులు,కార్యకర్తలు మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి పెరమండ్ల నవీన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చల్ల సత్య ప్రకాష్ యాదవ్,మాజీ గ్రామ వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల పర్వతాలు, యువజన కాంగ్రెస్ నాయకులు నోముల విష్ణు, ముత్యాల శివ కుమార్, నోముల స్వామి, నోముల యాదగిరి, ముత్యాల సాయిలు, పబ్బు ఉషన్, చిప్పలపల్లి ముత్తయ్య, నోముల ప్రతాప్, నోముల మురళి, చిప్పలపల్లి కిష్టయ్య, పుట్నాల భద్రయ్య, లింగయ్య కుటుంబ సభ్యులు ముత్యాల పర్వతాలు ముత్యాల మినయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ళలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి

భువనగిరి రూరల్ నవంబర్ 22 (ప్రభాతవార్త)

:హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ఆధ్వర్యంలో శనివారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మాట్లాడుతూ, జిల్లా పరిధిలోని ప్రభుత్వ హాస్టళ్లలోని బాలురు, బాలికలు చలితీవ్రతకు వణుకుతూ బాధపడుతూ జీవనం కొనసాగిస్తున్నారని అధికారులకు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. లేనియెడల ప్రభుత్వ అధికారులకు కనువిప్పయ్యేలా బిజెపి ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మూర్చ రాష్ట్ర నాయకులు ఎండి మహమూద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు, కొలిచెలిమి మలికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ధాన్యాన్ని మిల్లుకు తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

రామన్నపేట నవంబర్ 22 (ప్రభాతవార్త)

అక్రమంగా ధాన్యాన్ని మిల్లుకు తరలించిన వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరంలో ఉన్న పి.ఎ.సి.ఎస్ సెంటర్లోని ధాన్యాన్ని పిఎసిఎస్ సెంటర్ మార్కెట్ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తిని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మందడి విద్యాసాగర్ రెడ్డి బెదిరించి ధాన్యాన్ని సీరియల్ లేకుండా తరలించారు. మందడి విద్యాసాగర్ రెడ్డి తనఇంటి దగ్గర ధాన్యం పోసుకొని బినామీ పేరు మీద ధాన్యాన్ని లారీ లోడ్ చేసి స్థానిక రైస్ మిల్లుకు పంపించినట్లు తెలిపారు. దీంతో స్థానిక రైతులు గుర్తించి సంబంధిత అధికారులకు అలాగే పి.ఏ. సి.ఎస్ చైర్మన్ దృష్టికి తీసుకు రావడంతో సంబంధిత అధికారులు స్థానిక రైతులు అభ్యంతరం తెలియజేసినట్లు తెలిపారు. సదరు బి.ఆర్.ఎస్ నాయకులు మాకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ గ్రామంలో కరెంటును కూడా బంద్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన మాదిరిగా చేస్తే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం సహించదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పున్న జగన్మోహన్, పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవి, పెద్దగోని వెంకటేశం, పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, బొడ్డు సురేందర్రావు, ఎం.డి జమీరుద్దీన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం హాసభలను విజయవంతం చేయాలి



రామన్నపేట, నవంబర్ 22(ప్రభాత వార్త)

28 నుండి 30 వరకు సూర్యాపేటలో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ గీతన్నల రణభేరిని విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం వారువిదుదల చేసి మాట్లాడుతూ కల్లుగీత వృత్తి చేసే వారందరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీ అయిన నాలుగువేల పెన్షన్ ఇవ్వాలని, అలాగే ఎక్స్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఎక్స్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు పరిశ్రమలు నెలకొల్పి తగిన నిధులు కేటాయించాలన్నారు. గీతా కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి భావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మునికుంట్ల లెనిన్, మండల నాయకులు బాలగోని నరసింహ, భావండ్లపల్లి సత్యం, ఎర్ర శేకర్, బోయపల్లి శంకర్, బైరు రమేష్, కొత్త మల్లేష్, సుర్వి ఎల్లయ్య, గోపగోని ధర్మరాజు, ఎర్ర సత్తయ్య, బోయపల్లి వెంకటయ్య, బోయపల్లి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



బీబీనగర్, నవంబర్ 22 (ప్రభాతవార్త)

పొగ కాలుష్యం నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హారిక హై స్కూల్ కరస్పాండెంట్ ఈ. శ్రీనివాస్ రెడ్డి కోరారు. కేంద్రంలో పాఠశాల విద్యార్థులు పొగ కాలుష్యం పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పొగ కాలుష్యం అధికమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరచుకొని కాలుష్య నివారణకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, భాస్కర్, భవాని, మోనిక, కవిత, హసీనా, ఫ్లోరెన్స్, అనురాధ, భవ్య, లావణ్య, లక్ష్మీ సుధా, అశ్విని, మోనిక, సునీత, భవాని, శివాని, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల బాలికల విజేతలకు బహుమతులు

జాజిరెడ్డిగూడెం, నవంబర్ 2 (ప్రభాత వార్త)



బాల బాలికల ప్రతిభను వెలికితీయడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష్యంగా బాలల దినోత్సవం సందర్భంగా జాజిరెడ్డిగూడెంలో వివిధ ప్రతిభా పోటీలు నిర్వహించబడ్డాయి. గ్రామ మండలంలోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విజేతల కోసం బహుమతి ప్రధానోత్సవం నవంబర్ 22, 2025న జడ్పిహెచ్ఎస్ జాజిరెడ్డిగూడెం పాఠశాలలో జరిగింది. మొత్తం 60 మంది విజేతలకు బహుమతులు మరియు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమం జాజిరెడ్డిగూడెం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (జవా – జాజిరెడ్డిగూడెం విద్యార్థి అలూమిని అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించి, ప్రభుత్వ పాఠశాలల విద్యా అభివృద్ధికి దోహదం చేస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగారం సిఐ నాగేశ్వర్ రావు, అర్వపల్లి ఎస్ఐ సైదులు, ఎంఆర్ఓ శ్రీకాంత్, ఎంఈఓ బాలు నాయక్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కోఆర్డినేటర్ బింగి కృష్ణమూర్తి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎల్లంల కోమిరెల్లి, సుతారాపు అనిల్ కుమార్, సుతారాపు సోమశేఖర్, రెండు పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కొరపిడత నరేష్, శిగ శ్రీను, కొణతం జగన్నాథం, గ్రామ యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళాసంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణి

జాజిరెడ్డిగూడెం నవంబర్ 22(ప్రభాత వార్త)

అర్వపల్లి గ్రామంలోని మహిళా సంఘ సభ్యులకు తెలియజేయునది ఏమనగా, నేడు (ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి – మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం కింద చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడును. రెగ్యులర్గా నడుస్తున్న సంఘాల సభ్యులు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరడమైనది. ప్రతి సంఘం నుండి పది మంది సభ్యులు హాజరు కావాలి. ఎవరి చీర వారికే అందజేయబడును; సంతకం తీసుకుని ఇవ్వబడును. కాబట్టి అర్వపల్లి గ్రామంలోని మహిళా సంఘ సభ్యులందరూ నేడు ఎంపీడీవో కార్యాలయానికి తప్పనిసరిగా హాజరు కావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి ప్రకటన విడుదల చేయడం జరిగింది

## చింతల భూపాల్ రెడ్డి కి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

చౌటుప్పల్, నవంబర్ 22 (ప్రభాతవార్త)




చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ భూపాల్ రెడ్డి యువజన సంఘం నాయకుడిగా, ఉమ్మడి జిల్లా రైతు సంఘం నేతగా, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా, సాంకేతిక పరమైన సేవలందించి జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును అందుకున్నారన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ఈ ప్రాంతంలో చిరస్థాయి నాయకుడిగా నిలిచారన్నారు. చౌటుప్పల్ సర్పంచ్ గా, ఎంపీటీసీగా ఉన్న కాలంలో పార్టీలకు అతీతంగా చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన పరిష్కరించే వారిని, అనేక ఉద్యమాల్లో ముందుండి నడిపించిన నాయకుడు భూపాల్ రెడ్డి అన్నారు. భౌతికంగా దూరమైన మీ పోరాట స్ఫూర్తి ,మీరు వేసిన ఉద్యమ బాటలు మీ ఆశయ సాధన కోసం పని చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, నాయకులు బందారు నరసింహ, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, ఉష్కాగుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, చికిరి ఈదయ్య, మోగుదాల రాములు, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిండు వర్షాకాలంలో తప్పని నీటి తిప్పలు

గుండాల, నవంబర్ 22 (ప్రభాత వార్త)

నిండు వర్షాకాలం మధ్యలో ఇక్కడ మంచినీళ్ల కోసం అలమటించాల్సిన దుస్థితి యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో తలెత్తింది. తలపుడి బిక్కేరు వాగు ప్రవహిస్తున్న గ్రామంలోని మంచినీటికి సరఫరా చేసే పిడబ్ల్యూ స్కీం బోర్లు చెడిపోయిన నెలలు గడిచిపోతున్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సైతం నిధుల లేమితో చేతులు ఎత్తేశారు ..దీంతో వంగాల గ్రామంలో తాగునీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది. రోజంతా వర్షాలు పడుతున్నా.. గ్రామస్తుల ఇళ్లలో నీటి బొట్టుకూడా రాణి పరిస్థితి నెలకొంది. గ్రామంలో ప్రధానంగా ఆధారపడే పీడబ్ల్యూఎస్ స్కీం మోటర్లు మళ్లీ మళ్లీ కాలిపోతుండటంతో సరఫరా పూర్తిగా అస్తవ్యస్తమైంది. వరుసగా వానలు పడటంతో విద్యుత్ అంతరాయం పెరిగి, దెబ్బతిన్న మోటర్లను మరమ్మతు చేయడంలో సిబ్బంది తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామానికి నీరు సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ కూడా పలు చోట్ల పగుళ్ల రావడంతో, నీరు లీకై వృధా అవుతోంది. ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలు లేక ప్రజలు వ్యవసాయ బోరు బావుల పై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామానికి కేటాయించిన ప్రత్యేక అధికారి నిధుల లేమి కారణంగా మరమ్మతులు నిలిచిపోయాయని వెల్లడించడంతో ప్రజల అసంతృప్తి మరింత పెరిగింది. అత్యవసరంగా నిధులు ఆమోదం రావాల్సి ఉందని, లేకపోతే పరిస్థితి మరింత దిగజారిపోతుందని ఆయన పేర్కొన్నారు. వర్షాలు బాగా పడుతున్నాయి కానీ తాగటానికి ఒక బొట్టు నీళ్లు కూడా లేవంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ గ్రామ పంచాయతీ తుర్కలశాపురం గ్రామపంచాయతీలో విలీనం అయి ఉన్నది. పరిపాలన సౌలభ్యం నిమిత్తం వంగాల గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించినప్పటికీ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఆశించిన స్థాయిలో నిధులు విడుదలకు నోచుకోకపోతుండడంతో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయి.



# బహిరంగంగా వెల్లడించని ఎస్ ఈ ఈ ఈ పి సి

**2024**

**జనాభా లెక్కలుటెన్షన్ ...టెన్షన్**

**ఆశావహుల్లో ఉత్కంఠ**

**రిజర్వేషన్లన్నీ రొటేషన్ పద్ధతిలోనే**

**తొలిసారి బీసీ రిజర్వేషన్లు రొటేషన్ విధానంలో**

**పాత విధానంలోనే రిజర్వేషన్ల అమలుకు కసరత్తు**

**నేటికి వాయిదా పడ్డ రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకట**

**2011 జనాభా లెక్కల్లో ఎస్సీ ,ఎస్టీ సర్పంచ్ రిజర్వేషన్లు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో రానున్న రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియపై సస్పెన్స్ కొనసాగుతోంది. నేడు ప్రకటించాల్సిన రిజర్వేషన్ల డ్రాఫ్ట్ జాబితా మరోసారి వాయిదా పడటంతో, పోటీకి సిద్ధంగా ఉన్న అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొన్నది. ప్రత్యేకంగా సర్పంచ్ స్థానాలపై దృష్టి పెట్టిన అభ్యర్థులు రాత్రింబవళ్ళు లెక్కలు వేస్తూ గడుపుతున్నారు. అధికార వర్గాల ప్రకారంబూత్ లెవల్ మ్యాపింగ్, కుల వారీ జనాభా లెక్కలు, జ్యాగ్రఫికల్ సర్దుబాట్లు పూర్తికావాల్సి ఉండడం వలననే రిజర్వేషన్ల ప్రక్రియ వాయిదా పడిందని సమాచారం.

## రిజర్వేషన్లన్నీ రొటేషన్ పద్ధతిలోనే..

గతంలో ఎన్నడు లేని విధంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లన్నీ రొటేషన్ విధానాల్లో అమలు చేసే విధంగా శనివారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ 46 స్పష్టం చేస్తుంది. గతంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేసి ఓటర్ల సంఖ్య ఆధారంగా ఏ గ్రామంలోనైతే బీసీ ఓటర్లు ఎక్కువ ఉంటే సదర గ్రామాలను బీసీలకు రిజర్వేషన్ ప్రకారంగా కేటాయింపులు జరిగేది. కాగా ప్రస్తుతం ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 42 ప్రకారం గతంలో జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా బీసీలకు కేటాయించిన గ్రామాలు తిరిగి బీసీలకు కేటాయించకుండా రొటేషన్ పద్ధతిని ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల కేటాయింపుల్లో అవలంభించిన విధానాలనే అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. దీంతో ఇప్పటివరకు తమ గ్రామ రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉందని భావించిన బీసీలు 2024లో డెడికేటెడ్ కమిషన్ సూచన మేరకు గ్రామాల్లో చేపట్టిన ఎస్ ఈ ఈ ఈ పి సి జనాభా లెక్కల ఆధారంగా రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించే పనిలో అధికారులు కసరత్తు ప్రారంభించడంతో ఆశావాహుల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నది. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేస్తే తమకు అనుకూలంగా ఉందన్న రిజర్వేషన్లు మార్పులు జరిగే అవకాశాలు సైతం లేకపోవడంతో సోమవారం ప్రకటన చేసి రిజర్వేషన్ ప్రకటన వరకు బీసీ సామాజిక వర్గాల నుంచి పోటీ చేయాలనే ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్ నెలకొన్నది. ఇది ఇలా ఉంటేఈసారి రిజర్వేషన్ల కేటాయింపుల్లో పెద్ద మార్పు ఏమిటంటేఅన్నీ రిజర్వేషన్లు రొటేషన్ సిస్టమ్‌లో అమలు చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటి వరకూ ఉన్న స్థిర విధానం నుంచి తొలిసారిగా బయటకు వచ్చి, ప్రతి సారి వేరువేరు గ్రామాలకు రిజర్వేషన్లను మార్చే విధానం చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## పాత రిజర్వేషన్ విధానంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు...

ప్రభుత్వం ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా తెచ్చిన జీఓలను న్యాయస్థానాలు కొట్టివేయడంతో రిజర్వేషన్ల శాతం 50 శాతం లోబడే ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపింది. దీంతో బీసీ సామాజిక వర్గాల నుంచి పోటీ చేయాలనుకునే ఆశావాహుల ఆశాలన్నీ తలకిందులుగా మారాయి. గత ప్రభుత్వ హాయంలో నిర్వహించిన పాత పద్ధతిలోని రిజర్వేషన్ల మేరకే ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వం భావించినప్పటికీ సరికొత్త విధానానికి తెరలేపింది. గతంలో ఎన్నడు లేని విధంగా బీసీ రిజర్వేషన్ల అమలులో రొటేషన్ విధానాన్ని అమలు చేయాలని జీవో జారీ చేయడంతో గ్రామాల్లో అంతా గందరగోళం నెలకొన్నది ఈ గ్రామం ఏ రిజర్వేషన్ కు వర్తిస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడంతో ఆశవాహులు మరింత గందరగోళానికి గురికావాల్సిన పరిస్థితి క్షేత్రస్థాయిలో నెలకొంది.

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1782 గ్రామాల్లో ఎన్నికల నిర్వహణకు కసరత్తు...

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మూడు నల్గొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేటల్లో ఎన్నికవాతావరణం మరింత వేడెక్కుతోంది. మొత్తం1,782 గ్రామపంచాయతీలకు, 15,568 వార్డులకుఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, జిల్లా అధికారులు బూత్ స్థాయిలో సిబ్బందిఎంపిక, నియోజకవర్గాల రిజర్వేషన్ప్రక్రియ, పోలింగ్ స్టేషన్ల సవరణ వంటిపనులను దశలవారీగా పూర్తి పూర్తి చేసేపనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలకు7494 వార్డులకు, సూర్యాపేట జిల్లాలో 486గ్రామపంచాయతీలకు 4388 వార్డులకు, యాదాద్రిభువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలకు370 4 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకుఅధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు

## 2018లో అమలు చేసిన రిజర్వేషన్లు ఇవే..

2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో భాగంగా నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో అమలువేసిన రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో కొనసాగుతున్న గుండాల మండలం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జనగామ జిల్లాలో కొనసాగింది .ప్రస్తుతం గుండాల మండలంలోని 20 గ్రామ పంచాయతీలు కలుపుకొని కొత్తగా ఏర్పడ్డ ఏడు గ్రామాలతో పాటు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది .ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న భూదాన్ పోచంపల్లి మండలం సాయి గూడెం గ్రామపంచాయతీని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేశారు .దీంతో జిల్లాలో 427 గ్రామాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో 100 శాతం ఎస్టీలు కలిగిన 35 గ్రామాల్లో 17 మహిళలకు, 18 పురుషులకు కేటాయించారు. సాధారణంగా ఎస్టీ రిజర్వేషన్ కింద 12 రిజర్వ్ అయితే అందులో 6పురుషులకు, 6 స్థానాలు స్త్రీలకు ,ఎస్సీలకు 66 స్థానాలు కేటాయిస్తే అందులో 33 పురుషులకు ,33 స్త్రీలకు, బీసీలకు 115 స్థానాలు కేటాయిస్తే అందులో 57 మహిళలకు, 58 పురుషులకు రిజర్వేషన్ల ల్లో కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించారు. .

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

*నల్గొండ.. ప్రతినిధి ..ప్రభాతవార్త నవంబర్ 22శనివారం*




నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాల ఆవరణలో ఉన్న ఉదయ ఆదిత్య భవన్ లో ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేసి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరు లుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రైస్ మిల్లుల కొరతను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించే బాధ్యతను కూడా వారికి అప్పగించాలని ఆలోచించినట్లు తెలిపారు. ప్రభుత్వమే మహిళా సంఘాలకు రుణం మంజూరు చేసి ఆర్ అండ్ బి శాఖ ద్వారా రైస్ మిల్లులు నిర్మిస్తాము మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పైలెట్



పద్ధతిన నల్గొండ జిల్లాలో మహిళల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని, జిల్లాలో రైస్ మిల్లుల కొరతను ఈ విధంగా తీరుస్తామని ,ఇందుకుగాను వారికి ముందుగా రుణాలు అందజేసి రైస్ మిల్లులను వారే నిర్వహించుకునేలా దానిపై వచ్చే లాభం ద్వారా ప్రతినెల తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా, తద్వారా లాభం పొందే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. అవసరమైన స్థలాలను చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వచ్చే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులు ఏర్పాటు చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు ఉచిత బస్సు సౌకర్యాన్ని, బస్సులను వారే నిర్వహించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కేటాయింపు ,బడి పిల్లల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత అప్పగించామని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారి నిలబడినమే కాకుండా, కుటుంబాలను పోషించుకుంటూ ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు. మహిళలు స్వయంకృషితో పైకి వచ్చేందుకు పెట్రోల్ పంపులు కేటాయించామని, నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతినెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలు గ్రామాలలో నిర్వహించే సమావేశాలలో ఆర్థిక అంశాల తో పాటు, సామాజిక అంశాలను కూడా చర్చించాలని, ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే ఆర్థికంగా సహాయం చేసి మహిళలు బాగుపడేందుకు సహకారం అందిస్తామని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందని ,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హఫీజ్ ఖాన్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏడు ఇసుక లారీల సీజ్

మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర సరిహద్దు నల్గొండ జిల్లా వాడపల్లి నుంచి మిర్యాలగూడ వస్తున్న అక్రమ ఇసుక లారీలను వాడపల్లి పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని పిడుగురాళ్ల, పల్నాడు, గుంటూరు, ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను లారీల్లో మిర్యాలగూడ కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద నిఘా వేసి పట్టుకున్నట్లు చెప్పారు. ఈనెల 13 నుంచి ఇప్పటివరకు ఏడు లారీలను పట్టుకొని సీజ్ చేసినట్లు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇసుక అక్రమ రవాణాలో ఏపీకి చెందిన వెంకట్రావు, సైదా రెడ్డి లను అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్టు చెప్పారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు

*గట్టుప్పల్ /మునుగోడు ప్రభాతవార్త*

మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామనిలక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు.మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన





అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటి, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు

మద్యం నియంత్రణ పై మహిళల హర్షం 2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు... మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం నియంత్రణపై మహిళలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు... ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో శ్రీదేవి , ఎంపీడీవో యుగంధర్ రెడ్డి , ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్ , మహిళా సంఘాల గ్రూపు లీడర్లు పాల్గొన్నారు...

## మహిళా శక్తి చీరల పంపిణీ



*గట్టుప్పల్ /మర్రిగూడ ప్రభాత వార్త నవంబర్ 22*

మర్రిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను తహసీల్దార్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి అర్హురాలికి అందించడం తమ బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మునయ్య, ఏపీఎం వెంకటేష్, ఆర్ఐ పాండు రంగారెడ్డి పాల్గొని చీరలను లబ్ధిదారులకు అందించారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీను, వైస్ చైర్మన్ నక్క శ్రీను, మేతరీ యాదయ్య, మాజీ ఎంపిటిసి బాలయ్య, సత్తిరెడ్డి,సిరిపంగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

*కొండమల్లేపల్లి 22 నవంబర్ ప్రభాతవార్త:*



పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ (ఏ సి ఓ ఈ) లక్ష్మీ ప్రభ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి లోని శ్రీ క్రాంతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ ,తృతీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయాలనుకూలంగా పరీక్ష పత్రాలను డౌన్లోడ్ చేసుకొని నిబంధనల ప్రకారం పరీక్షలను నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. ఆమె వెంట సిట్టింగ్ స్క్వాడ్ సతీష్, కళాశాల ప్రిన్సిపల్ గుంటూరు ఆంజనేయులు, ఏవో ఎర్ర మాద గోవర్ధన్ రెడ్డి, నరేంద్ర చారి, తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చండూరుకు రాక

*చండూరు 22 నవంబర్ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో గల రైతు సేవ సహకార సంఘం బ్యాంక్ ఆవరణలో నిర్మించే గోడౌన్ శంకుస్థాపన కార్యక్రమం లో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి పాల్గొంటారని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా కార్యక్రమంలో ఆయన వెంట డిసిసిబి నల్గొండ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం కోరారు .

## విద్యార్థి సంఘం నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు

*కొండమల్లేపల్లి, 22 నవంబర్, ప్రభాతవార్త:*



ఈనెల 26న మహబూబ్నగర్ లో గిరిజన విద్యార్థి సంఘం నిర్వహిస్తున్న చలో మహబూబ్నగర్ నిరసన దీక్షకు గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతవత్ బాబు రామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు లక్పతి నాయక్ లు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. గిరిజన హక్కుల పరిరక్షణ, గిరిజన విద్యార్థుల విద్యా అవకాశాల విస్తరణ, విద్యా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ ఉద్యమం చారిత్రాత్మకం అని వారు పేర్కొన్నారు. గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసన దీక్షలో అందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వివిధ లంబాడి సంఘ నాయకులు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తు, విద్యా విధానం, రాజ్యాంగ హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం అత్యంత కీలకమని,అందరూ ఒకే గొంతుతో ఐక్యంగా 26వ తేదీన మహబూబ్నగర్‌కు వెళ్లి మద్దతు తెలపాలని కోరారు. అదేవిధంగా గిరిజన విద్యార్థి సంఘం చేపట్టిన ఈ ఉద్యమం విజయవంతం కావాలని ఆకాంక్షి స్తూ, గిరిజన సంక్షేమ సంఘం తరఫున పూర్తి మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో శ్రీను నాయక్, మోహన్ పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్ ల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలి

*రాజాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :*

నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తే బీ జే పీ ని దేశ కార్మిక వర్గం క్షమించదని, వెంటనే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)జిల్లా ఉపాధ్యక్షులు రేగు శ్రీశైలం డిమాండ్ చేశారు.శనివారం నాడు ఇఫ్టూ జాతీయ కమిటీ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు రాజా పేట లో లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,లేబర్ కోడ్ ల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక వ్యతిరేక విధానాలను నశించాలను పెద్ద పెట్టున నినదించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల మూల పోశయ్య, ఇఫ్టూ నాయకులు యెమ్మ బాలరాజు,బుగ్గ కొమురయ్య, దయ్యాల సిద్దులు, గవ్వల బాలయ్య, జూకంటి చంద్రయ్య, బాబు కృష్ణ, కొలిపాక బాలయ్య,ఎర్ర గోకుల రంజిత్, మేక ఉపేందర్, కర్రే కిష్టయ్య, పుప్పాల మల్లయ్య, కాళీ నరసింహ, దయ్యాల రవి, బి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బకాయి బిల్లులు చెల్లించాలంటే సింగారం పాడి రైతుల నిరసన.

*. . రాజాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :*

బకాయి 8 పాల బిల్లులు 15 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగ్రహించిన సింగారం మదర్ డైరీ రైతులు శనివారం రాజాపేట లోని పాలశీతలీకరణ కేంద్రం కు, గేటు కు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేసి, ధర్నా చేపట్టి తీవ్రంగా స్పందించారు. సుమారు ఐదు గంటలకు పైగా రైతులు సింగారం పాల చైర్మన్ గుర్రాల రాజు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బిల్లులు చెల్లించని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి పదవికి అనర్హుడని వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని, చేతగాని చైర్మన్ సీట్లో కూర్చునే అర్హత లేదని తీవ్రంగా స్పందించారు. రేణిగుంట పాల చైర్మన్ తో పాటు పలువురు చైర్మన్ పాల్గొని గుడిపాటి విధానం పట్ల తీవ్రంగా విమర్శించారు. గేటుకు తాళం వేసి ముందు కంచే వేయగా రాజపేట ఎం.సి.సి. మేనేజర్ నచ్చజెప్పారు. మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ సంఘటన స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడి సమస్యలు వివరించి నచ్చజెప్పారు. మరో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి ఫోన్లో నిరసన చేస్తున్న రైతులతో మాట్లాడి సముదాయించారు. డిసెంబర్ ఒకటవ తేదీలోగా మూడు బిల్లులు తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో సంధిలా భాస్కర్ గౌడ్ గొల్లపల్లి రామ్ రెడ్డి ల విజ్ఞప్తి మేరకు సింగారం పాడి రైతులు తమ నిరసనను విరమించు కున్నారు. డిసెంబర్ రెండవ తేదీ తర్వాత మిగతా బిల్లుల కోసం కూడా తమ నిరసన కొనసాగించనున్నట్లు తీవ్రతరం చేసున్నట్లు పాడి రైతులు హెచ్చరించారు.

## నేడు మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ ఖరారు.

*త్రిపురారం. నవంబర్ 22, ప్రభాతవార్త:.*

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీ రెండవ సాధారణఎన్నికలు 2025 భాగంగా ప్రభుత్వం త్వరలో నిర్వహించే ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మహిళా రిజర్వేషన్ కొరకు డ్రా చేపట్టనున్నారు. అందులో భాగంగా ఈనెల 23న మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 270 వార్డు సభ్యులలో 50 శాతం మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ కొరకు నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలను గల అన్ని వార్డులలో 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, డెడికేషన్ కమిటీ నిర్ధారించిన ఎస్ ఈ ఈ ఈ పిసి 2024 ప్రకారం బీసీ రిజర్వేషన్ల కొరకు డ్రా తీసి ఎందుకు నిర్వహిస్తున్న ఈ సమావేశం గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్నం దున సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆమె తెలిపారు. ఆమె వెంట సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు.

## నేడు ఇందిరమ్మ చీరల పంపిణీ

*త్రిపురారం, నవంబర్ 22. ప్రభాసవార్త:.*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ ఈనెల 23న మండలంలోని అన్ని గ్రామ సంఘాల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు ఐకెపి ఏ పీ ఎం కానూరి నాగేందర్ తెలిపారు. మండలంలోని 54 గ్రామ సంఘాల పరిధిలోని 11880 మంది మహిళా సంఘాల సభ్యులతో పాటు స్వయం సహాయక సంఘాలను సభ్యులు కానీ మహిళలతో కలిపి13,861 చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వయోజనులైన మహిళలందరూ తమ ఆధార్ కార్డు రేషన్ కార్డుతో పంపిణీ కేంద్రాలకు వెళ్లి చీరలను పొందాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఆయా గ్రామ సంఘాల బాధ్యులు,విఓఏ లు పారదర్శకంగా చీరల పంపిణీ చేయాలన్నారు.

## రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ మండల కార్యదర్శిగా సలి కంటి ప్రతాప్

*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్22*



తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్(గిలీ గీగినీ ) మండల మహాసభ ప్రాథమిక పాఠశాల నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి పాఠశాల మండల మహాసభలో202526 సంవత్సరానికి మండల ఆఫీస్ బేరర్స్ ఎన్నికలలో సలికంటి ప్రతాప్ మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షు లు గా ఎల్ అంజయ్య ఉపాధ్యక్షులుగాగి. ఝాన్సీ కోశాధికారిగా యాద్గగిరి రెడ్డిని జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పేరుమాల్ల వెంకటేశం పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సుశీల, అలీ, స త్తయ్య, అబ్బాస్, జాఫర్ పాషా, ఏడుకొం డలు, సతీష్ పూర్ణిమ, స్వాతి, అర్వ అశోక్, రవికుమార్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీ సీ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



మోటకొండూర్, నవంబర్ 22, (ప్రభాతవార్త):
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిభాపూలే బీ సీ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలికలు నేటి సమాజంలో అనేక వత్తిడులను ఎదుర్కోవాల్సి వస్తుందని చదువు పై కాకుండా సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని ,సోషల్ మీడియా పై అప్రమత్తంగా ఉండా లని ,తల్లి తండ్రులు పెట్టుకున్న ఆశలను సుసంపన్నం చేయాలని చెప్పి బాల్య వివాహాల నిషేధం, విద్యా హక్కులు, పోక్సో చట్టం, మాదక ద్రవ్య నిషేధం, న్యాయ సహాయం పై బాలికలకు అవగాహన కల్పించారు. బాలరక్షక్ భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి ్మ , సి డబ్ల్యు సి సభ్యులు కె.మల్లేష్ మాట్లాడుతూ బాలికల సంరక్షణకు సంస్థ ద్వారా అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు, జిల్లా బాలల సంరక్షణ సంస్థ ద్వారా ఎప్పటి కప్పుడు బాలల సంరక్షణ సమాచారం తీసుకొని తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థినులు బాల్యవివాహాల నిషేధం, మాదకద్రవ్య నిషేధం అంశాల పై సమాజ మార్పుకు లఘు ప్రదర్శన ఇచ్చి న్యాయమూర్తి ప్రశంశలు పొందారు. కార్యక్రమములో న్యూట్రీ షనిస్ట్ జెస్సి రోజి బాలికలకు పోషణ, ఆరోగ్యంపై తీసుకునే చర్యలపై పి పి టి ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. జ్యోతి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్వాతి పాఠశా లలో విద్యార్థినులకు చదువుతో పాటు విజ్ఞానం, విలువలతో కూడి న విద్యను అందిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమములో పి ఇ టి రజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సి లకు కూడా దేవస్థానంలో సూపర్డెంట్ పోస్ట్ లు ఇవ్వాలి

యాదగిరిగుట్ట, నవంబర్ 22,(ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహా స్వామి దేవస్థానం లో గత నాలుగు, ఐదు నెలలనుంచి సూపర్డెంట్ పోస్టులు ఖాళీగా వున్నా . అందులో ఎస్ సి లకు సంబంధించి ఇంకా పెండింగ్లోనే వున్నాయి. అదే సమయంలో బి సి, వో సి కులస్థుల కు మాత్రం వారికి సంబంధించిన పోస్టులు కేటాంచారు. మరి ఎస్ సి లకు ఎందుకు కేటాయిస్తలేరు. దయ చేసి ఎస్ సి లో అర్హులైన వారిని గుర్తించి వారికి కేటాంచవలసిన పోస్టులను వారికి కేటాంచగలరని మనవి చేస్తూ, కాస్త దీనిపైన దేవస్థాన కార్యనిర్వాహన అధికారి దృష్టి సారించి త్వరలో దీని పైన కాలయాపన చేయకుండా తగిన పోస్టులకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద శంకర్ మాదిగ,బూడిద జానీ,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నిధులు మంజూరికై బీర్లకు వినతి

రాజాపేట, నవంబర్ 22, (ప్రభాతవార్త):



రాజపేట మండల కేంద్రంలో బీసీ పద్మశాలి సంఘ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరి చేయాలని కోరుతూ శనివారం రాత్రి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. రాజాపేట లోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘ నాయకులు కలిసి బీర్ల ఐలయ్యకు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా వివరాలు చెప్పారు. తమ సంఘం కు వున్న రెండువందల చదరపు గజాల స్థలం లో బిసి పద్మశాలి సంఘ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరి చేయాలని కోరగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు చిన్నం వెంకటరమణ చెప్పారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

## విద్యార్థులకు ఐడెంటింటి కార్డులు, క్రీడా దుస్తులు పంపిణీ



మోటకొండూర్, నవంబర్ 22, (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు సుదగాని పౌండేషన్ ఆధ్వర్యంలో ఐడెంటింటి కార్డులు, క్రీడా దుస్తులు శనివారం సుదగాని పౌండేషన్ డైరెక్టర్ సుదగాని రామ దాసు గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా రామదా సు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ, శ్రద్ధతో చదువుకోని మంచి ఫలితాలు తీసుకరావాలి అని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థుల కు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అం డగా ఉంటుందని,మంచి ర్యాం కులు సాధించేందుకు ప్రోత్సహిస్తుం ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, కె రాజగోపాల్, ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, విశ్వరూపం, భవానీ మల్లేశం, ఫరూక్ రమేష్,సుదగాని ఫౌండేషన్ ప్రతినిధులు పల్లె నరేష్ గౌడ్ ,మాచన రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల గిరి ప్రదక్షిణ కరపత్రం ఆవిష్కరణ



యాదగిరిగుట్ట, నవంబర్ 22,(ప్రభాతవార్త :
డిసెంబర్ 1వ తేదీ సోమవారం ఉదయం 5 గంటలకు శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి కొలువైన యాదగిరి కొండ చుట్టూ నిర్వహించే గిరి ప్రదక్షి ణ కరపత్రాలను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు శనివారం ఆవిష్కరించారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ రఘు, యాదగిరిగుట్ట అయ్యప్ప సేవ సమితి గురు స్వాములు ఎరుకల అనిల్ స్వామి,ర్యాకల రాజు స్వామి, ట్రాఫిక్ సిఐ కృష్ణస్వామి, కాచారం శీను స్వామి,సుడుగు శ్రీనివాస్ రెడ్డి స్వామీ , బింగి పాండు స్వామి, తీగల చందు స్వామి, పాల బాలు స్వామి,తీగల చందు స్వామి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

తుర్కపల్లి, నవంబర్ 22 (ప్రభాతవా



అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. ఎస్సై తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన పార్వతి లాలి స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్ పై అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తుర్కపల్లి గ్రామ శివారులోని సబ్ స్టేషన్ వద్ద స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ను ఆపి తనిఖీ చేయగా ఒక కవర్లో సుమారుగా 100 గ్రాముల గంజాయి దొరికిందని అన్నారు.సదర్ వ్యక్తి గంజాయిని ఉప్పల్ నుండి కొమరవెల్లికి అమ్మడం కోసం తీసుకు వెళుతున్నట్లు తెలిపారు.వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 100 గ్రాముల గంజాయి, స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ,ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ అక్షాన్ష్ యాదవ్, యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, పర్యవేక్షణలో ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



రాజాపేట, నవంబర్ 22, (ప్రభాతవార్త :
గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రాజపేట కొత్త కాలనీలో తాళ్లపల్లి రంగమ్మ కుటుంబానికి శనివారం ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యాన్ని అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తాళ్ల పెల్లి ప్రవీణ్, పూస బాలయ్య, బిళ్ళకూరి వెంకటేష్, సున్నం బట్టి రాజు, దప్పు రాజు, మామిడి చంద్రమోళి, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, ఎనబోయిన వెంకటేష్, లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మి నర్సింహ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రాప్రదేశ్ మంత్రివర్యులు.



యాదగిరిగుట్ట, నవంబర్ 22,(ప్రభాతవార్త):
యాదగిరిగుట్ట లక్షి ్మ నర్సింహ స్వామి ని ఆంధ్రప్రదేశ్ సమాచార



పౌర సంబంధాల శాఖమాత్యులు కొలుసు పార్థసారథి కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. వారి మనవరాలికి అన్నప్రాసన జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయ స్వాగతం పలికారు. ఆతరువాతవేదాశీర్వచనం చేసిన వేద పండితులు,స్వామి వారి లడ్డు ప్రసాదం,స్వామి వారి ఫోటో అందజేశారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

నిడమనూరు (ప్రభాతవార్త నవంబర్22
మండలంలోని సోమవారి గూడెం స్పెషల్ డెవలప్మెంట్ నిధుల నుండి ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణంతో పనులకు శనివారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం శంకుస్థాపన చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మండలంల్లోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాసరెడ్డి నర్సింగ్ విజయకుమార్,, జైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి ముంగి శివ మారయ్య, వరక శ్రీను, నాగయ్య,బసవప్ప, రామలింగయ్య అంజయ్య, సత్యం,,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ ఖరారు.

త్రిపురారం. నవంబర్ 22, (ప్రభాతవార్త):
స్థానిక సంస్థల ఎన్నికల మహిళా రిజర్వేషన్ కొరకు డ్రా చేపట్టనున్నారు. ఈనెల 23న ఉదయం 9:30 గంటలకు పరిషత్ కార్యాలయంలో మండలంలోని 270 వార్డు సభ్యులలో 50 శాతం మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ కొరకు నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలను గల అన్ని వార్డులలో 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, డెడికేషన్ కమిటీ నిర్ధారించిన ఎస్ ఈ ఈ పిసి 2024 ప్రకారం బీసీ రిజర్వేషన్ల కొరకు డ్రా తీసి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్నం దున సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆమె తెలిపారు. ఆమె వెంట సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు.

## బాల్య వివాహాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు

*సూర్యాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలోని మున్యానాయక్ తండా నందు మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు గారు మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా బాల్యవివాహాలపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, మన రాష్ట్రాన్ని అదేవిధంగా మన సూర్యాపేట జిల్లాని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా, జిల్లాగా మార్చడం మనందరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత. చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని, చదువును కోల్పోతున్నారు. శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సరిగ్గా లేకపోవడంతో, తల్లులుగా మారినప్పుడు వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాదు, మొత్తం సమాజ పురోగతిని కూడా అడ్డుకుంటుంది. మన తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి కఠిన చర్యలు తీసుకుంటోంది. బాల్య వివాహాలను నిషేధిస్తూ చట్టాలు ఉన్నాయి అన్నారు అదేవిధంగా ఐసీపీఎస్, చైల్డ్ హెల్ప్ లైన, పోలీసులు సభ్యులుగా కలిసి ఎప్పటికప్పుడు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే చిల్డ్రన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కీ కాని 100 నెంబర్ కీ కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపరవైజర్ మంగతాయమ్మ జిల్లా బాలల రక్షణ అధికారి రవి మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య చివ్వేంల పీహెచ్సి డాక్టర్ భవాని, ఐసీపీఎస్ నాగరాజు, జెండర్ స్పెషలిస్ట్ వినోద్ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*మద్దిరాల /నవంబర్ 22: ప్రభాత వార్త:*



విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి కే రవికుమార్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ మీటింగ్ రెండవ రోజు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. ఎస్ ఏ వన్ పరీక్షల్లో తరగతి వారీగా విద్యార్థిలు సాధించిన పగతిని సమీక్ష సమావేశంలో ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్ కవిత కాంప్లెక్స్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఆర్పీలు కల్లూరి నాగయ్య పి విష్ణుకుమార్ డి శ్రీనివాస్ టి శ్రీనివాస్ రెడ్డి గంట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎం ఎల్ ఎ కడియం

*ధర్మసాగర్ నవంబర్ 22 (ప్రభాతవార్త)*

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల గ్రామంలోని 64 డివిజన్లో శనివారం ఔటర్ రింగ్ రోడ్ నుండి ఉనికి చర్ల వరకు బీటి రోడ్డు పనులకు స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కడియం కావ్య కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజు పై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉనికిచర్లలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం ఏర్పాటు చేయడం జరిగిందని ఉనీకిచెర్లలో ఇదివరకే ప్రపోజల్లో ఉన్న 20 ఎకరాలలో స్థలంలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం రాబోతుందని ధర్మసాగర్ మండలంలో దేవనూరు ఇనుపరాతి గట్లలో టూరిస్టులకు అన్ని సదుపాయాలు ఉండేట్లుగా సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఫోటో సెండ్ చెయ్ ఈ అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని అన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాడని నిధులు కూడా కాదనకుండా ఇస్తున్నాడని వాటిని సరైన విధానంలో ఉపయోగించుకోవాలి అని అన్నారు. వరంగల్ పట్నానికి అండర్ డ్రైనేజీ సమస్య కూడా తీరుతుందని ఎంపీ కడియం కావ్య అన్నారు. వరంగల్ అభివృద్ధికి కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి కమిషనర్ కమిషనర్ ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. మన స్థానిక కార్పొరేటర్ 64వ డివిజన్ ఆవాల రాధిక రెడ్డి పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నారని ఆమెకు కూడా ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్ మెండేటరీ బయో మెట్రిక్ పై అవగాహన కలిగించాలి

### జాయింట్ కలెక్టర్ శ్రీ సీత రామ రావు.

*సూర్యాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్ మెండేటరీ బయో మెట్రిక్ 5 15 సంవత్సరాల వారికి అప్డేట్ చేయడానికి చేసిన ఒక రోజు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ శ్రీ సీత రామ రావు హాజరు అయ్యి మండల ఆపరేటర్ లకు సూచనలు ఇవ్వటం జరిగినది. ప్రతి మండలానికి ఒక ఆపరేటర్ ను ఎస్. ఎన్. ఆర్ ఏజెన్సీ వారీ ద్వారా రాష్ట్ర కార్యాలయం వారు నియమించటం జరిగినది. వీరు వారికి కేటాయించిన మండలం లోనిఅన్నిపాఠశాలలో, విద్యార్థుల ఆధార్ సవరణలు(పేరు, పుట్టిన తేదీ) చేసి అలాగే మెండేటరీ బయో మెట్రిక్ లు కూడా అప్ డేట్ చేయాల్సి ఉన్నది. ఇట్టి అప్ డేట్ లు జిల్లా వ్యాప్తంగా 24532 విద్యార్థులకు చేయ వలసిఉన్నది. ప్రతి ఒక్కరు 10 సంవత్సరాలకి, ఒకసారి బయో మెట్రిక్ అప్ డేట్ చేయాలి. పాఠశాలలో చదివే విద్యార్థుల బయో మెట్రిక్స్ ఆధార్ లో చాలా మంది తల్లి దండ్రులు



విద్యార్థులను అప్ డేట్ చేయలేదు . కావున పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినారు. ప్రతిఒక్క ఆపరేటర్లకు పాఠశాలల వారిగా ఉన్న వివరాలను ఇవ్వటం జరిగినది. ఇట్టి ఏజెన్సీ ఆపరేటర్ లు పాఠశాలకు వెళ్ళి విద్యార్థుల బయో మెట్రిక్స్ త్వరిత గతిన పెండింగ్ ఉన్న వారివి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచనలు ఇవ్వటం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రవీణ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, శ్రవణ్ కుమార్, సూర్యనారాయణ జిల్లాసెక్టోరియల్, అధికారులు, కలెక్టరేట్ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫార్ అహ్మద్ , శ్రీధర్ జిల్లా టెక్ నికల్ పర్సన్, ఎస్. ఎన్ అర్ ఏజెన్సీ మహేందర్, దస్తగిరి మరియు ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## నేడే వరంగల్ ట్రైసిటీ ఆఫ్ మారథాన్2025

### క్రెడాయ్ ఆధ్వర్యంలో



*ప్రభాతవార్త సుబేదారి*

:ఆదివారం రోజు ఉదయం ఐదు గంటలకు క్రీడాయి ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్ 2025 పేరిట ఉమ్మడి నగరం యొక్క వారసత్వం ,కళలను పరిరక్షి ంచి ప్రోత్సహించాలని మోటో తో వరంగల్, హనుమకొండ ,కాజీపేట ట్రైసిటీలను కలుపుతూ 21 కిలోమీటర్లు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి మారథాన్ రన్నర్స్ అందరు పాల్గొని ట్రై సిటీస్ యొక్క గొప్పతనాన్ని తెలియజేసే విధంగా కాళోజీ కళాక్షేత్రం నుండి ప్రారంభించి ఆర్ట్స్ కాలేజ్, కలెక్టరేట్ మీదుగా ఎన్ఐటి ఫాతిమా జంక్షన్ నుండి 100 ఫీట్ రోడ్ మీద గా పిజిఆర్ గార్డెన్ ను కలుపుతూ వడ్డేపల్లి చర్చ్ కేయూ క్రాస్ నుండి నయీమ్ నగర్ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుండి మళ్లీ కాళోజీ కళాక్షేత్రం వద్ద ఈ యొక్క ఆఫ్ మారథాన్ 21 కిలోమీటర్లు పరుగు పందెం పూర్తి చేసిన అథ్లెట్ లకు బహుమతి ప్రధానోత్సవాలతో ఈ కార్యక్రమం ముగింపు పలకనున్నట్లు ఈ ట్రై సిటీస్ ఆఫ్ మార్థాన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు

## ప్రభుత్వ పాఠశాల గొప్పతనం చాటాలి

*కొత్తగూడ, నవంబర్ 22, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం చాటేలా ఉపాధ్యాయుల పనితీరు మార్చుకుని పాఠశాలలను కాపాడుకోవాలని ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని ఎదుళ్లపల్లి, బత్తులపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల వ్యక్తిగత శ్రద్ధ తప్పనిసరిగా ఉండాలన్నారు. పాఠ్య ప్రణాళికతో బోధన జరగాలని, పాఠశాల సమయ పాలన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలకు సంబంధించిన ప్రతి కార్యక్రమాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎఫ్ ఎల్ ఎస్ ద్వారా మూడవ తరగతి విద్యార్థులను సంసిద్ధులను చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ బోధకులుగా గుర్తించిన రంగప్పగుడేం, గోపాలపురం పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సరియా, ఆర్ పీ లు రాము, రాంచందర్, సీ ఆర్ పి లు ఉపేందర్, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా దాస్యం జన్మదిన వేడుకలు

*నవంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శనివారం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాస్యం వినయ్ భాస్కర్ మొదట భద్రకాళి అమ్మవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిక్షణకు పాటుపడుదామని, మొక్కలు నాటుదామని పిలుపునిచ్చారు. టీం డీ సభ్యులు ఆర్. కే. నరేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లల కోసం కొనుగోలు చేసిన నోట్బుక్స్, పెన్స్ను దాస్యం వినయ్ భాస్కర్ కి అందజేశారు. పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన టీం డీ సభ్యులను వినయ్ భాస్కర్ అభినందించారు. కాగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ఎదుట కేక్ కటింగ్ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి వేడుకలు చేసుకున్నారు. చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో పులి రజినీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రుద్రేశ్వరుడికి దాస్యం వినయ్ భాస్కర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఓరుగల్లు ప్రజలకు సేవ చేయాలని ప్రార్థనలు చేశారు. దాస్యం వినయ్ భాస్కర్ గోత్ర నామాలతో అర్చణ, అభిషేకాలు నిర్వహించారు. 5వ డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్ ఆధ్వర్యంలో కొత్తురు జెండా ప్రాంతంలో కేక్ కటింగ్ చేశారు. 8వ డివిజన్ నాయకులు పానుగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా లో కేక్ కటింగ్ చేశారు. 29,11వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు భద్రకాళి దేవాలయం ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

*నవంబర్ 22, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:వి సి కె పార్టీ యూత్ విభాగం అంబాల అనిల్ కుమార్ హనుమకొండ ఎం.ఎల్.ఎ క్యాంప్ ఆఫీసులో ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తినడానికి మధ్యాహ్న భోజనం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు పడుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది. విద్యార్థుల సమస్యలు విన్న ఎమ్మెల్యే నాయిని రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే అన్నారు. వెంటనే స్పందించి తప్పకుండా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థుల సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి విసికె పార్టీ యూత్ విభాగం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల అనిల్ కుమార్ తో పాటు పాటు విద్యార్థి నాయకులు కనకం రిషి, మహమ్మద్ అష్రాఫ్, గణేష్, రాకేష్, రామ్ చరణ్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.